నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శుక్రవారం | 09 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

టీపీటీఎఫ్ ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభల పోస్టర్ విడుదల

నవతెలంగాణ-జోగిపేట



ఈనెల 11, 12 తేదీల్లో జరిగే తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు నాసర్ పటేల్‌లు అన్నారు. మండలంలోని ఆయా పాఠశాలల్లో ప్రచారం చేస్తూ వాల్‌పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పైన టీపీటీఎఫ్ పోరాడుతూనే ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడుతూ, ఉపాధ్యాయుల ప్రయోజనాల కోసం ఉద్యమిస్తోందన్నారు. విద్యాసభల జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆందోలు అధ్యక్షులు, కార్యదర్శి చంద్రప్రకాశ్, చంద్ర శేఖర్, అహ్మద్ అలీ, మహమ్మద్, ఫరీద్, మునీర్, విజేసి కుమార్, మహమ్మద్ అజీమ్ పాల్గొన్నారు.

డ్రయినేజీ వ్యవస్థ పునరుద్ధీకరణకు నిధులు మంజూరు చేయండి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు డివిజన్‌లో డ్రయినేజీ వ్యవస్థ పునరుద్ధీకరణకు నిధులు మంజూరు చేయాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్బీ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డిని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కోరారు. గురువారం ఆయన కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా 113వ డివిజన్ పటాన్‌చెరు పరిధిలోని జెపి కాలనీ, శాంతినగర్ కాలనీ, గౌతం నగర్ కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధీకరించాల్సిన అవసరం చాలా ఉందని, అందు కోసం రూ. 1 కోటి 15లక్షల నిధులు మంజూరు చేయాలని కోరారు. జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందించి.. త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్టు కార్పొరేటర్ తెలిపారు.



బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సీఎం రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బొల్లారం మున్సిపాల్టీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి నీతి నిజాయితీ ఉన్న వ్యక్తి అని, అబద్ధాలు ఆడరని అన్నారు. సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్‌ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమణయ్య, పరుశురాం, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, రాజ్‌గోపాల్, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, శ్రీకాంత్ రెడ్డి, జె.జెసింగ్, దిననాథ్, రాజారామ్, నరేందర్, కుమార్, శేఖర్, శంకర్, నర్సింహా, ధర్మ రావు, నాగరాజు, శ్రీను, రాజ, సత్యనారాయణ, దిగంబర్, వెంకట్, సతీష్, బషీర్, శివ, సందీప్, శైలేష్, ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ధ్వజస్తంభ మహోత్సవానికి పెద్దఎత్తున తరలి రావాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యామతాబాద్ గ్రామంలో గల హనుమాన్ మందిర పున:నిర్మాణ ప్రారంభోత్సవ సందర్భంగా నిర్వహించనున్న శిఖర ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈనెల 12న(సోమ వారం) ఆలయ ప్రవేశం, గోపూజ, అగ్ని ప్రతిష్ట పూజ కార్యక్రమాలతో ఉత్సవం ప్రారంభం అవుతుందన్నారు. 13, 14 తేదీల్లో ధ్వజస్తంభ ప్రతిష్టాపన, శిఖర ప్రతిష్టాపన, హనుమాన్ మందిర్ ఆలయ పూజలు ఉంటాయన్నారు. కాగా ఈ ఉత్సవాల కోసం ఆలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేసినట్టు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో వివిధ ఆశ్రమ పీఠాధిపతులు పాల్గొంటారన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని అంతారం ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. డీఈఓగా నీరజ్, ఎంఈఓగా అభిలాష్, కాంప్లెక్స్ హెచ్ఎంగా అరవింద్, హెచ్ఎంగా శరత్‌కుమార్, ఉపాధ్యాయులుగా జయశ్రీ, అర్చన,గీతాంజలి,అర్చన,అక్షిత,శ్రావణి, సందీప్,మానస, అరుణ్ కుమార్, రిషి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజ్, రమేష్, సుజాత, ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెల బహుకరణ

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన ఓ పేదింటి ఆడపడుచు వివాహానికి మన సమాజం ఫౌండేషన్ నిర్వాహకులు పుస్తెమెట్టెలు, చీరను బహుకరించారు. ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ స్వామి మాట్లాడుతూ..ఫౌండేషన్‌ను స్థాపించిన నాటి నుంచి అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించినట్టు చెప్పారు. పేదింటి ఆడపడుచులకు పుస్తె మెట్టలు, విద్యార్థులకు రాత పుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు, వృద్ధులకు దుప్పట్లు, అత్యవసర సమయంలో రక్తదానం లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అందరి సహకారంతో భవిష్యత్తులో మరెన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కాగా ఆడపడుచు తల్లిదండ్రులు ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్, సందీప్ కుమార్, విజ్ఞేశ్వర్, ఫణి తదితరులు పాల్గొన్నారు.



ఉరుసు ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హజ్రత్ పీర్ గైబ్ సాహెబ్ దర్గా ఉరుసు ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ఉత్సవ నిర్వాహకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఉర్సు ఉత్సవాలు ఈనెల 16న సర్కార్ గంధం, 17న న్యాల్‌కల్ కూరగాయల సంత, 18 పశువుల సంత, 19న ఆయా గ్రామాల గంధం ఊరేగింపు ఉంటుందన్నారు. 20న అంతరాష్ట్ర కుస్తీ పోటీలు, 21న న్యాల్‌కల్ దర్గా వద్ద కూరగాయల సంత నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్, శివ శంకరయ్య స్వామి, సత్యనారాయణ, ఇసాం పటేల్ , బసవరాజ్, ప్రవీణ్, మకుసుద్ ఉన్నారు.

14.12 లక్షల ఓటర్లు



పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితాలు సిద్ధం..

- ఈనెల 8న ఫోటోలతో కూడిన జాబితా విడుదల
- ఐదు నియోజకవర్గాలో ముగిసిన ఓటర్ల ప్రక్రియ
- అత్యల్పం నారాయణఖేడ్‌లో 235571...
- అత్యధికంగా పటాన్‌చెరులో 407419 మంది..

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	థర్డ్‌జెండర్	మొత్తం
నారాయణఖేడ్	118064	117498	9	235571
అందోల్	122026	127364	8	249398
జహీరాబాద్	136569	136391	2	272962
సంగారెడ్డి	122021	125284	33	247319
పటాన్‌చెరు	209757	197577	85	407410
మొత్తం	708437	704114	137	1412688

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున ఓటర్ల జాబితాలు సిద్ధమయ్యాయి. కొత్త ఓటర్ల నమోదు, సవరణలకు అవకాశం ముగియడంతో తుది జాబితాలు ఫైనల్ అయ్యాయి. జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు జిల్లా ఓటర్ల జాబితాను పంపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని విస్తృత ప్రచారం చేశారు. జిల్లా అధికార యంత్రాంగం ఓటర్ల నమోదు ప్రక్రియ గురించి అవగహనా కార్యక్రమాలు, ర్యాలీలు, రన్స్ వంటి కార్యక్రమాల ద్వారా ఓటు విలువను తెలియజేసే ప్రయత్నాలు ఫలించాయి. నూతన ఓటర్ల నమోదు ఆశించిన మేరకు జరిగింది. సవరణకు సంబంధించి పేర్లలో దొర్లిన తప్పులు, అడ్రస్ మార్పు వంటివి కూడా చేయించుకున్నారు.

14.12 లక్షల మంది ఓటర్లు..

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు అందజేసిన ఓటర్ల జాబితా వివరాలను పరిశీలిస్తే... జిల్లా వ్యాప్తంగా 14, 12,688 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 708437 మంది, మహిళలు 704114 మంది, థర్డ్ జెండర్స్ 137 మంది కలిపి మొత్తం 14 లక్షలా 12 వేలా 688 మంది ఓటర్లున్నారు. నియోజకవర్గాల వారిగా చూస్తే... నారాయణఖేడ్ నియోజకవర్గంలో పురుషులు 118064 మంది, మహిళలు 117498 మంది, ఇతరులు 9 మంది కలిపి 235571 మంది ఓటర్లున్నారు. అందోల్ నియోకజవర్గంలో పురుషులు 122026 మంది, మహిళలు 127364 మంది, ఇతరులు 8 మంది కలిపి 249398 మంది ఓటర్లున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో పురుషులు 136569 మంది, మహిళలు 136391 మంది, ఇతరులు 2 కలిపి 272962 మంది ఓటర్లున్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో పురుషులు 122021 మంది, మహిళలు 125284 మంది, ఇతరులు 33 మంది కలిపి 247338 మంది ఓటర్లున్నారు. పటాన్‌చెరు నియోజ కవర్గంలో పురుషులు 209757 మంది, మహిళలు 197577 మంది, ఇతరులు 85 మంది కలిపి 407419 మంది ఓటర్లున్నారు. అత్యధికంగా పటాన్‌చెరు నియోజక ర్గంలో 407419 మంది ఓటర్లుండగా అత్యల్పంగా నారాయణఖేడ్ నిజకవర్గంలో 235571 మంది మాత్రమే ఉన్నారు.

ఎన్ఆర్ఐ 103...సర్వీస్ ఓటర్లు 354 మంది

సాధారణ ఓటర్లతో పాటు నాన్ రెసిడెన్షియల్ ఇండియన్స్ ఎన్ఆర్ఐ, సర్వీస్ ఓటర్లు కూడా ఉన్నారు. ఎన్ఆర్ఐ ఓటర్లలో అందోల్‌లో ఐదుగరు పురుషులు, జహీరాబాద్ నియోజకవర్గంలో ఐదుగురు పురుషులు, సంగారెడ్డి నియోజకవర్గంలో 14 మంది పురుషులు, ఒక మహిళా ఓటర్లున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 61 మంది పురుషులు, 17 మంది మహిళలు కలిపి 78 మంది ఎన్ఆర్ఐ ఓటర్లున్నారు. జిల్లా వ్యాప్తంగా 103 మం ది ఎన్ఆర్ఐ ఓటర్లున్నారు. అదే విధంగా సర్వీస్ ఓటర్లను పరిశీలిస్తే... నారాయణఖేడ్ నియోకజవర్గంలో 67, అందోల్ నియోజకరవ్గంలో 48, జహీరాబాద్ నియోజకవర్గంలో 104, సంగారెడ్డి నియోజకవర్గంలో 65, పటాన్‌చెరు నియోజకవర్గంలో 70 కలిపి మొత్తం 354 ఓట్లు ఉన్నాయి.

ఓటు చైతన్య కార్యక్రమాలు..

జిల్లాలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ విజయ వంతంగా ముగిసింది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాల్సిన ప్రాధాన్యతను తెలియజేస్తూ అనేక రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో పాటు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోనూ ఓటు నమోదుపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆధ్వర్యంలో ర్యాలీలు, వివిధ పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేస్తూ అవకగహనా కార్యక్రమాలు చేపట్టారు. ఆయా కళాశాలల్లో ఓటు నమోదు గురించి ప్రచారం చేశారు.

ప్రతిభకు లింగభేదం లేదు

- అపోలో ఆస్పత్రుల సామాజిక సేవ (సీఎస్ఆర్) ఉపాధ్యక్షురాలు ఉపాసన కామినేని
- జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభమైన గీతం వార్షిక విద్యార్థి ఉత్సవం 'ప్రమాణ'

నవతెలంగాణ-పటాన్‌చెరు



'ప్రతిభ గొప్పగా మాట్లాడుతుంది. అది బాహ్యమైన వాటి కంటే చాలా ముఖ్యమైనది. ప్రతిభకు లింగభేదం లేదు. ఒక మహిళగా నేను నా సామర్థ్యాలతో శక్తివంతంగా భావిస్తున్నాను' అని అపోలో ఆస్పత్రుల సామాజిక సేవ (సీఎస్ఆర్) ఉపాధ్యక్షురాలు ఉపాసన కామినేని కొణిదెల అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో ప్రతియేటా నిర్వహించే మూడ్రోజుల సాంకేతిక, సాంస్కృతిక (టెక్నో, కల్చరల్ ఫెస్ట్) పండుగను గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపాసన మాట్లాడుతూ.. ఆడ, మగ అనే లింగ భేదం లేకుండా, విశేషమైన విజయాల కోసం కృషిచేయాలని, తమ అత్యుత్తమ ప్రదర్శనకు తమను తాము సన్నద్ధం చేసుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ ప్రారంభోత్సవంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న విశాఖ ఇండస్ట్రీస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గడ్డం వంశీకృష్ణ తన స్వీయ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. వ్యక్తులకు అందుబాటులో ఉన్న అపరిమితమైన అవకాశాలను ఎత్తిచూపారు. హద్దులను అధిగమించి ఆయా వ్యక్తుల అభిరుచులు, ఆసక్తులను అనుగుణంగా జీవితంలో రాణిం చాలని హితవు పలికారు. ఎలక్ట్రికల్, మేనేజ్ మెంట్ నేపథ్యం ఉన్న తాను సౌరశక్తి రంగంలో ఉన్న అభిరుచితో సౌర పై కప్పును రూపొందించి, మేథో హక్కు (పేటెంట్) పొందానని, అలాగే ఎలక్ట్రికల్ వాహనాల రంగంలో ఉన్న ఆసక్తి మేరకు ఓ ఎలక్ట్రికల్ బైకు ను రూపొందించిన మన దేశంలో ఆరు పేటెంట్లు పొందినట్టు చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, ప్రమాణ- 2024 అధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ పి.త్రినాథరావు, స్టూడెంట్ లైఫ్ అధికారులు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. నమూనా ఐక్య రాజ్య సమితి శిక్షణ కార్యశాల, ఆర్కి టెక్చర్ నమూనాల ప్రదర్శన, బ్యాండ్ల పోటీ, ట్రెజర్ హంట్, సంగీతం, నృత్య ప్రదర్శనలతో సహా అనేక ఆకర్షణీయమైన కార్యక్రమాలతో గీతం విద్యార్థులు ప్రమాణ ఫెస్టు కు వన్నెల ద్దారు. ఈ పండుగతో పాటు సంప్రదాయ వస్త్రధారణ దినోత్సవాన్ని కూడా విద్యార్థులు నిర్వహించారు. సీతాకోక చిలుకలై కలియ తిరుగుతున్న విద్యార్థులతో గీతం ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకుంది.ప్రమాణ-2024 అన్ని హద్దుల దాటిన ప్రతిభాస్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, సృజ నాత్మకత,ఆవిష్కరణ,కలుపుకుపోయే వేడుకగా కొనసాగుతోంది.





మహిళలు స్వశక్తితో ఎదగాలి

నవతెలంగాణ-జిన్నారం

మహిళలు స్వశక్తితో ఎదుగుతూ అన్ని రంగాల్లో రాణించాలని మాదారం మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్ అన్నారు. నియోజకవర్గంలోని కెమికల్స్ కంపెనీ యాజమాన్యం స్థానిక మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రం, కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశ్రమ ప్రతినిధులు, మాదారం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఏఈపిఆర్ మల్లేశం బృందంతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. పరిశ్రమలు గ్రామీణ అభివృద్ధిలో సామాజికపరమైన చేయూతను విస్తృతంగా అందించాల్సిన అవసరాన్ని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏఈ పిఆర్ మల్లేశం, మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్‌తో పాటు పరిశ్రమ ప్రతినిధులు శ్యాంసుందర్, నరేష్ చందు, గ్రామపంచాయతీ సెక్రటరీ నవీన్ కుమార్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు గణేష్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేరళ ప్రభుత్వం పట్ల మోడీ కక్షపూరిత వైఖరి సరికాదు

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మల్లికార్జున్
- కేరళ ప్రభుత్వానికి సంఘీభావంగా ప్రదర్శన

నవతెలంగాణ-సంగారెడ్డి



కేరళ ప్రభుత్వం పట్ల కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న కక్షపూరిత వైఖరి సరికాదు అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మల్లికార్జున్ అన్నారు. కేరళ ప్రభుత్వానికి సంఘీభావంగా గురువారం సంగారెడ్డిలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జే.మల్లికార్జున్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు, సమైక్య విధానానికి భిన్నంగా వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కేరళ ప్రభుత్వం కార్మిక వర్గానికి, ప్రజలకు, రైతులకు అన్ని విధాల సౌకర్యాలు, సంక్షేమాన్ని అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కనీస వేతనాలు, ప్రజలకు 16 రకాల నిత్యవసర సరుకులు అందిస్తున్నదన్నారు. అలాంటి ప్రభుత్వానికి సహకరించాల్సింది పోయి.. కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని.. అలాగే గవర్నర్‌తో అడ్డంకులు సృష్టిస్తున్నదని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు ఒక విధంగా.. ఇతర రాష్ట్రాలకు మరో విధంగా నిధులు కేటాయిస్తూ వివక్షత చూపిస్తున్నదన్నారు. కేరళ రాష్ట్రంలో అన్ని విధాల సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వంపై కక్షపూరిత వైఖరిని విడనాడాలన్నారు. లేని యెడల కార్మిక వర్గం గుణపాఠం చెప్తుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి 4 లేబర్ కోడ్‌లను తెచ్చిందని.. కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఈ కోడ్‌లను అమలు చేయకుండా కార్మిక వర్గానికి అండదండగా ఉంటున్నదన్నారు. అలాంటి ప్రభుత్వంపై కక్షపూరితంగా వ్యవహరిస్తే కార్మిక వర్గం సరైన గుణపాఠం చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్ కార్యదర్శి జి.సాయిలు నాయకులు ఎం.యాదగిరి, ప్రవీణ్, రమేష్, ఆలీ, వేణు గోపాల్, సువర్ణ, శ్రీనివాస్, మల్లారెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో మహిళ హత్య

- మాటామాటా పెరగడంతో బండరాయితో మోది హతమార్చిన ప్రియుడు
- ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించి.. మృతదేహానికి రాయిని కట్టి నీటి మడుగులో పడేసిన వైనం..
- నిందితుడే స్వయంగా లొంగిపోవడంతో వెలుగులోకి ఘటన

నవతెలంగాణ-హత్నూర


(ఫైల్)

మద్యం మత్తులో ఉండగా మాటామాటా పెరగడంతో కోపోద్రిక్తుడైన ఓ వ్యక్తి.. వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళను బండరాయితో బాది హతమార్చాడు. అంతటితో ఆగక పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అనంతరం మృత దేహానికి రాయిని కట్టి ఓ నీటి మడుగులో పడేశాడు. గత నెల 31న ఈ ఘటన జరగ్గా.. గురువారం రోజున స్వయంగా నిందితుడే పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోవడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

ఎస్ఐ సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం హత్నూర మండలం గోవింద్‌రాజ్‌పల్లి గ్రామానికి చెందిన వడ్డె సునిత(34)కు, నాగుల్దేవ్‌పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో గతంలో వివాహం జరిగింది. కొన్ని కారణాల వల్ల అతడితో విడాకులు తీసుకొని.. తన సొంత సోదరి భర్తను రెండో వివాహం చేసుకున్నది. అనారోగ్యం కారణంగా కొన్నేండ్ల క్రితం అతడు మృతి చెందాడు. అప్పటి నుంచి సునిత తన తల్లిగారి ఊరైన గోవింద్‌రాజ్‌పల్లిలోనే ఉంటూ ఇద్దరు కొడుకులను చదివిస్తున్నది. అయితే కొన్నాళ్ళుగా మాదుర గ్రామానికి చెందిన దత్తయ్యతో ఆమెకు పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ నేపథ్యంలో గత నెల(జనవరి) 31న మాదుర శివారులో ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య గొడవ జరిగి మాటామాటా పెరిగింది. కోపోద్రిక్తుడైన దత్తయ్య.. సునిత తలపై బండరాయితో మోది హతమార్చాడు. అంతటితో ఆగకుండా ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అనంతరం ఓ బండరాయిని కట్టి నీటి మడుగులో పడేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కాగా 31న సునిత కనిపించకపోవడంతో కుటుంబీకులు చుట్టు పక్కన వెతికారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకన్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో నిందితుడే స్వయంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి లొంగిపోవడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

పచ్చని ప్రాంతంలో డంపుయార్డ్ వద్దు

- నల్లవల్లి, కొత్తపల్లి, లక్ష్మాపూర్, ప్యారానగర్ గ్రామస్తుల రాస్తారోకో..

నవతెలంగాణ-గుమ్మడిదల



పచ్చటి అటవీ ప్రాంతంలో డంపుయార్డు ఏర్పాటు చేయొద్దంటూ సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి, కొత్తపల్లి, లక్ష్మాపూర్, ప్యారానగర్ గ్రామాల ప్రజలు రోడ్డెక్కారు. జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు దోమడుగు శంకర్, బానోవత్ ఆంజనేయులు, గడ్డం హనుమంత్ రెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం నర్సాపూర్-బాలానగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. పచ్చటి వాతావరణంతో ఆదర్శ గ్రామాలుగా అవార్డులు అందుకున్న ఈ ప్రాంతంలో డంపుయార్డ్ ఏర్పాటు చేస్తే.. వాతావరణం దెబ్బతినడంతోపాటు ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతారన్నారు. అంతేకాకండా ఇక్కడ ఎక్కువగా రైతు కుటుంబాలే ఉన్నాయని.. జీవనాధరంగా ఉన్న వారి పంట పొలాలు కూడా నాశనమవుతాయన్నారు. గుమ్మడిదల మండలంలోని గ్రామాలతో పాటు నర్సాపూర్ రాయరావ్ చెరువు కూడా కలుషితమయ్యే ప్రమాదం ఉన్నదన్నారు. కనీసం అటవీశాఖ జిల్లా అధికారులైనా ఈ డంపుయార్డ్ వల్ల వన్యప్రాణులకు కలిగే నష్టాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. వెంటనే ఈ డంపుయార్డ్ అనుమతులను ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, ఆయా గ్రామాల ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలును పకడ్బందీగా అమలు చేయాలి

- సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మమత

నవతెలంగాణ-సంగారెడ్డి



మహిళా చట్టాలును పకడ్బందీగా అమలు చేయాలని, సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మమత విద్యార్థినులకు పిలుపునిచ్చారు. రాయల్ జూనియర్ కళాశాలలో జిల్లా గర్ల్స్ కన్వెన్షన్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మమత హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళా అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు చేస్తుందన్నారు. విద్యార్థినులు అందరూ మరో సావిత్రిబాయి పూలేలు కావాలని కోరారు. అణిచివేయబడుతున్న ప్రతి మహిళ అగ్ని జ్వాలలై ఉండాలని విద్యా రంగంతో పాటు రాజకీయాల్లోనూ మహిళలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ప్రస్తుతం సమాజంలో విద్యార్థినిలు హార్మోన్ల లోపంతో 12, 13 ఏండ్ల వయసులోనే పేదదోవ పడుతున్నారన్నారు.సోషల్ మీడియా, యూట్యూబ్, టిక్ టాక్, ఇన్‌స్టాగ్రామ్, సినిమాల్లో అశ్లీల చిత్రాలే దానికి ముఖ్య కారణమన్నారు. సోషల్ మీడియా జోలికి పోవద్దని సూచించారు. దేశంలో మహిళలు అభివృద్ధిలో వెనకబడటానికి మనుస్మృతినే కారణమని.. దాన్ని అనుసరిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం స్త్రీని సమాజంలో ఆట బొమ్మల చిన్నచూపు చూస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సరస్వతిని చదువుల తల్లిగా కీర్తిస్తున్నా.. ఆడపిల్ల చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగితే ఎందుకు సమాజం సహకరించడం లేదన్నారు. ప్రస్తుత సమాజంలో ఉన్న మహిళలకు అమ్మాయిలకు దేశ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రగతిశీల ఆలోచనతో అన్ని రంగాలలో తమ స్థానాన్ని దక్కించుకునేలా మహిళ హక్కులు పరిరక్షణకు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన గర్ల్స్ సబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు.గర్ల్స్ కన్వీనర్ గా వాణి కో కన్వీనర్‌గా సాక్షి కమిటీ సభ్యులుగా స్వప్న, మనీలా, వందన, మైత్రి, సౌమ్య, చాందిని, వైష్ణవి, మీనాక్షి, వర్షిని, వరలక్ష్మి, లక్ష్మి, భార్గవి, శోభారాణి మంజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, జిల్లా నాయకులు రవి కిరణ్ గౌడ్, వివిధ కళాశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని బంజారా సేవాలాల్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహన్ అన్నారు. నారాయణఖేడ్‌లో పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల ఉన్న గిరిజన కుటుంబాలను మనోభావాలను గౌరవించి.. సేవాలాల్ మహారాజ్ జయంతి అయిన ఫిబ్రవరి 15ను సీఎం రేవంత్‌రెడ్డి సెలవుదినంగా అసెంబ్లీలో ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ చౌహన్, రాజు నాయక్, ఫుల్ సింగ్, మోహన్ నాయక్, జైపాల్, హిరామన్, రమేష్, రవీందర్, కమల్, నెహ్రూ, దేవిసింఘ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.5లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రూ.5 లక్షల జెడ్పీటీసీ నిధులతో సీసీరోడ్డు పనులను జెడ్పీటీసీ స్వప్న భాస్కర్ గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అంతేకాకుండా మరింత అభివృద్ధి చేయడానికి విడతల వారీగా గ్రామాల్లో కార్యక్రమాలు చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివశంకరయ్య స్వామి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు సత్యనారాయణ, మాజీ వార్డు మెంబ ర్లు సుమిత్రమ్మ, బస్వారాజ్, మండల మైనార్టీ నాయకులు మాక్సూద్, ఈసం పటేల్, బిఆర్ఎస్ నాయకులు ప్రభు ,బసయ్య స్వామి, శివరాజ్, శ్రీనివాస్, ముస్తఫా, కుద్దుస్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పండరీపూర్ దిండి పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నాగలిగిద్ద నుంచి పండరీపూర్ వరకు అంబాదాసు మహారాజు ఆధ్వర్యంలో జరుగుతున్న దిండి మహా పాదయాత్ర కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్షేమంగా వెళ్లి పాండురంగని దర్శనం చేసుకుని.. ఖేడ్ నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, నాగిశెట్టి, ఉత్తం రావు, అశోక్ ఠాకుర్, సునీల్ పాటిల్, దిగంబర్, శ్రీకాంత్, ర్యకల గోపాల్,కిరణ్ రావు పాటిల్,అశోక్ రెడ్డి,సంతోష్ కుమార్, భక్తులు తదితరులు ఉన్నారు.



పరిశుభ్రతలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామాల్లో పరిశుభ్రత స్పెషల్ డ్రైవ్‌లో పంచాయతీ సెక్రెటరీలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని సంగారెడ్డి జిల్లా జెడ్పీ సీఈఓ ఎల్లయ్య హెచ్చరించారు. పారిశుధ్యం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా హుసేల్లి, గంగ్వార్ గ్రామాలను మండల అధికారులతో కలిసి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆయా గ్రామాల్లోని నర్సరీ, పారిశుధ్యం పనులను పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్‌లో గ్రామస్తులు, మహిళా సంఘాలు, ప్రత్యేకాధికారులు సంయుక్తంగా పనిచేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎంపీడీఓ ఎప్పటికప్పుడు ఆయా పనులను పర్యవేక్షించాలన్నారు. వేసవికాలంలో మంచినీటి సమస్య లేకుండా దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్ రెడ్డి, డీఎల్పీఓ రాఘవరావు,ఎంపీఓ సురేష్, సెక్రెటరీలు నాగభూషణం, వివేక్ తదితరులున్నారు.



యూరియా సమస్య రాకుండా చూడాలి

నవతెలంగాణ-హత్నూర

రైతులకు యూరియా సమస్య రాకుండా ఫర్టిలైజర్ యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు సూచించారు. మండలంలోని దౌల్తాబాద్‌లో గల ఫర్టిలైజర్స్ దుకాణాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూరియా అయిపోయే పరిస్థితి ఉంటే.. ముందస్తుగానే లోడ్ తెప్పించుకుని రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి పంటకు కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే యూరియా తక్కువ వాడాలన్నారు. కాండం పురుగులను గమనిస్తే కార్‌టాక్ హైడ్రోక్లోరైడ్ 4 గ్రాముల గుళికలు 8 కిలోలు ఎకరానికి వేసుకోవాలని.. లేదా క్లోరంటనిప్రోలు 4జి గుళికలు నాలుగు కిలోలు 20 నుంచి 25 కిలోల ఇసుకలో కలిపి చల్లుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రేమ్‌రాజ్, స్రవంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సీఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన అనిల్‌కుమార్‌ను జోగిపేట కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో నాయకులు రవి, రాములు, కృష్ణ, శ్రీనివాస్, యాదగిరి, యాదయ్య తదితరులు శాలువా పూలమాలలతో సన్మానించారు.



పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

నవతెలంగాణ-జిన్నారం

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిన్నారం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రాములు అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక కమ్యూనిటీహాల్ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక శ్రమదానం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు పారిశుధ్యం ప్రాధాన్యతపై లోతైన అవగాహన కలిగి ఉండడమే కాకుండా పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత నివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీకాంత్ రెడ్డి, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యనగండ్ల నరేందర్ గౌడ్, నాయకులు గోకర్ శ్రీధర్ గౌడ్, గోపగౌని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాపూర్ మాజీ సర్పంచ్‌కు సన్మానం

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కిష్టాపూర్ మాజీ సర్పంచ్ హస్నాపురం కృష్ణారెడ్డిని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల బృందం గురువారం శాలువాతో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. గత ఐదేండ్ల నుంచి పాఠశాలలకు సంబంధించిన కార్యక్రమాల్లో తనవంతు సాయం అందిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన సర్పంచ్ కృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల చుట్టూ ప్రహరీ, నూతన తరగతి గదులు, నల్లా కలెక్షన్లు, ఎలక్ట్రిసిటీ వర్క్స్ లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తన మీద చూపించిన ప్రేమాభిమానాలను, తన పదవీ కాలంలో సహకరించిన ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పాఠశాలకు సంబంధించిన విషయంలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, పార్టీ అధ్యక్షులు రామ్‌సింగ్‌ను ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఆలీ, నారాయణఖేడ్ ఆత్మ చైర్మన్ రామ్‌సింగ్, సొసైటీ వైస్‌చైర్మెన్ రామ్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ కే హనుమన్లు , పోచయ్య తదితరులు పాల్గొన్నారు,

పారిశుధ్య వారోత్సవాల్లో అందరూ భాగస్వాలవ్వాలి

- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్
- జాతీయ రహదారి ఇరువైపులా ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా డెమోలేషన్ డ్రైవ్

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఈనెల 7 నుంచి 15 వరకు చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో అందరూ భాగస్వాములై.. తమ గ్రామాభివృద్ధికి బాటలుగా వేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. మండలంలోని ముత్తంగి, రుద్రారం గ్రామాల్లో గురువారం మహిళలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ముత్తంగి జాతీయ రహదారి నుండి రుద్రారం వరకు రహదారి ఇరువైపులను పోలీస్, ట్రాఫిక్ పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 647 గ్రామపంచాయతీల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. అలాగే ముత్తంగి స్వీట్ హార్ట్ జాతీయ రహదారి నుంచి రుద్రారం వరకు జాతీయ రహదారి ఇరువైపులా 100 కిట్లు ఉండాల్సి ఉన్నప్పటికీ కొంత ఆక్రమణలకు గురి కావడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు చెప్పారు. ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వంలోనే డెమోలేషన్ డ్రైవ్ చేపట్టనున్నట్లు చెప్పారు. నేడు గ్రీన్ డే కార్యక్రమాలు చేపట్టినట్లు ఈ సందర్భంగా తెలియ జేశారు ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ సతీష్ రెడ్డి, ప్రత్యేక అధికారులు భాస్కర్, ఎంపీడీవో, ఎంపీఓ హరి శంకర్ గౌడ్, కాజా మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, ఉపేందర్ పంచాయితీ కార్యదర్శులు దయానంద్, రాజుకుమార్ పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతివ్వాలని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేను కోరిన బీరయ్య యాదవ్





నవతెలంగాణ-సంగారెడ్డి

బీఆర్ఎస్ ముఖ్య నాయకురాలు, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని తన నివాసంలో సీనియర్ నాయకులు బీరయ్య యాదవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో చేస్తున్న పోరాటం పట్ల.. పుష్ప గుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. జనాభాలో సగం శాతంగా ఉన్న బీసీ కుల లెక్కలు తీయాలని.. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ పోరాటం చేయాలని ఆమెను కోరగా.. దానికి సానుకూలంగా స్పందించారన్నారు. అంతేకాకుండా తన మెదక్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్య ర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని కోరినట్టు చెప్పారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందిస్తూ మద్దతు ఇస్తానని చెప్పింద న్నారు. అలాగే మాజీ మంత్రి, ప్రస్తుత నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తన ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించి.. అండగా ఉంటానని హామీ ఇచ్చి నట్టు బీరయ్య యాదవ్ తెలిపారు. తన అభ్యర్థిత్వానికి మద్ద తుగా నిలుస్తానని వారిద్దరికీ.. ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ప్రభుత్వ భూములు కాపాడాలని.. కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నారాయణఖేడ్ ఆర్డిఓ వెంకటేష్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మాణిక్ మాటాడుతూ.. నారాయణఖేడ్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రభుత్వ అసైన్మెంట్ భూములు, చెరువులు, శిఖం, ఫారెస్ట్, దేవాదాయ భూములు రెవెన్యూ అధికారుల సరైన పర్య వేక్షణ లేకపోవడంతో అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. అనేక చోట్ల కబ్జాలు జరిగి విషయం అధికారలుకు తెలిసినా.. చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి వెంచర్లు వేసినా పట్టించుకునే నాథుడే లేడని మండి పడ్డారు. ఖేడ్ డివిజన్ పరిధిలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని.. కబ్జాలను తొలగించి ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ భూములు కాపాడాలని లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. కాగా ప్రభుత్వ భూములను రక్షించేందుకు చర్యలు తీసుకుంటామని, కబ్జాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ వెంకటేష్ అన్నారు. డివిజన్ పరిధిలోని తహసిల్దార్లకు ఆదేశాలిచ్చి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబురావు, మెషప్ప, అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు కాన్షీరాం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

జోనల్ కమిషనర్ స్నేహ శభరిస్

పలు నిర్మాణాల కూల్చివేత

నవతెలంగాణ-పటాన్‌చెరు



అక్రమ కట్టడాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని జోనల్ కమిషనర్ స్నేహ శబరిస్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ హెచ్చరించారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో గల దోషం చెరువును కబ్జా చేసి చేపట్టిన అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు గురువారం కూల్చివేశారు. చెరువులను కబ్జా చేసి నిర్మించిన అక్రమ కట్టడాలపై జోనల్ కమిషనర్‌కి పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఫిర్యాదు చేశారు. దాంతో చర్యలు చేపట్టిన నూతన జోనల్ కమిషనర్ స్నేహ శభరీష్.. ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారుల సమక్షంలో అక్రమ కట్టడాల కూల్చివేతలు చేపట్టారు. తక్షణ చర్యలు చేపట్టినందుకు జోనల్ కమిషనర్‌కి కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ల సమీక్ష సమావేశంలో.. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని దోషం చెరువును కబ్జా చేసి ఎఫ్టిఎల్ పరిధిని ఆనుకొని అక్రమ నిర్మాణాలు జరిగుతున్నాయని, గతంలో కూడా ఇలాంటి నిర్మాణాల గురించి ఫిర్యాదు చేసినప్పటికి ఎవరూ సరైన చర్యలు చేపట్టలేదని నూతన జోనల్ కమిషనర్ స్నేహ శభరీష్‌కి వీడియో రూపంలో కార్పొరేటర్ వివరించారు. కాగా కార్పొరేటర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తక్షణమే చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ఇరిగేషన్ శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా.. గురువారం ఇరిగేషన్ శాఖ అధికారులు డీఈ నళిని, పావని 22వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేష్ , టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీహరీ, టౌన్ ప్లానింగ్ సిబ్బంది స్థానిక కార్పొరేటర్ కుమార్ యాదవ్ తో కలిసి దోషం చెరులో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఎఫ్టీఎల్, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలను చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మృతుని కుటుంబానికి జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని అలీఖాంపల్లి గ్రామానికి చెందిన రతన్‌సింగ్ నాయక్ ఇటీవలే మృతి చెందాడు. ఈ విషయం తెలిసి.. కల్హేర్ జెడ్పీటిసి నరసింహారెడ్డి గురువారం మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని అందించారు. ఆయనతోపాటు జిల్లా కోఆప్షన్ అలీ, పుణ్య నాయక్, డీలర్ రవి రతన్, గణపతి, రమేష్, చందర్, దేవ్‌సింగ్, కిషన్ తదితరులున్నారు.

జిన్నారం సీఐగా సుధీర్ కుమార్

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సుధీర్ కుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు గురువారం ఆయన బాధ్య తలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ పనిచేసిన సీఐ వేణు కుమార్ వీఆర్‌కు బదిలీ అయ్యారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL DIST JUDGE, AT: SANGAREDDY
E.P.No 40 of 2021
In
ARC.No. 686 of 2017

Between:
M/S.Shri ram City Union Finance ltd, Sangareddy Branch, Rep.By its authorised signatory N.Srinivas S/o.Somaiah, Age:44 Years, Occ:Recovery Divisional Manager ....Decree-Holder
And
Agmt No.ZHRBDPL1608310006
B.Vaijayanth & Others
.... Judgement-Debtors
J.Dr No.3.S.Krishna, S/o.Amrutha Rao, Occ: Govt Hindi Pundit School Teacher Gr-II, at Raikode Vill & Mdl,Sangareddy Dist, R/o H.No 6-59,Allipur Village, Zaheerabad, Mandal, Sangareddy dist.
Sir,

Please take notice that the above Decree Holder shriram finance finance Ltd has filed a Ep against you and jdr no 3 others, for recovery of many of Rs.5,19,391/- with costs and interest before the Hon'ble IV Addl Dist Judge, at: Sangareddy,the said matter posted for your appearance and counter if any, on 21.02.2024,at about 10-30 A.M.

Therefore you are hereby required to you attend before the Hon'ble IV Addl Dist Judge, Sangareddy dist, at Sangareddy, either personally or through your counsel on 21.02.2024, at about 10-30 A.M filling which matter will be decided in your absence. Hence this notice.

Place: Zaheerabad-Sangareddy
Date:07-02-2024

G.MALLAIAH
Advocates,
Sangareddy.

మంత్రి దామోదరను కలిసిన పోలీస్ రామచందర్

నవతెలంగాణ-సంగారెడ్డి



రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఎస్సీ, ఎస్టీల ఐక్య సంఘటన వేదిక అధ్యక్షులు పోలీస్ రామ్‌చందర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంగారెడ్డి జిల్లా కంది మండలం మక్తఅల్లూరు గ్రామంలో మాదిగ కులాలకు సంబంధిం చిన స్మశాన వాటికను ఇతరులు కబ్జా చేశారని మంత్రి దృష్టికి వినతిపత్రం ద్వారా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పోలీస్ రామచందర్ మాట్లాడుతూ.. స్వాతంత్రానికి ముందు గత 100 ఏండ్లుగా అదే భూమిలో బొందలు పెట్టడం, సమాధులు కట్టడం జరిగిందన్నారు. కానీ కొందరు స్వార్థపరులు అమా య కులకు భూమిని అక్రమంగా విక్రయించి.. ఒకే కులానికి చెందిన వారికి కొట్లాటలు పెట్టి పైసాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. స్మశాన వాటికను సాధించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి.. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగేరి శ్రీని వాస్, జి.సురేష్,జి.నర్సింలు, జి.సాయిలు, ఎం.బందయ్య, కె.శ్రీనివాస్, జి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట మండలంలోని బాచేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కాగా ఆయనకు పార్టీలో క్రియాశీలక సభ్యత్వం ఉండడంతో.. మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పార్టీ బీమా రూ.2లక్షలను మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన చెక్కును మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తన స్వగ్రామమైన ఖానాపూర్(కె) గ్రామంలో గురువారం మృతుని భార్య అనకంపేట లావణ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే.. పార్టీ బీమా కింద రూ.2లక్షలను మృతుని కుటుంబానికి అందజేసి అండగా నిలుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు రాంసింగ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుర్గారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సంగారెడ్డి, స్థానిక సర్పంచ్ పద్మా బాపూజీ, పార్టీ మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్, ఉపసర్పంచ్ సాయిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్



కల్హేర్ మండలంలోని ఖానాపూర్(కె) గ్రామానికి చెందిన సట్టి బాల్‌రెడ్డి ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గురువారం మృతుని ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడొద్దని.. కార్యకర్తలకు ఆపద వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం అదే మండలంలోని అల్లిఖాన్‌పల్లి గ్రామానికి చెందిన రతన్‌సింగ్ నాయక్ ఇటీవలే మృతి చెందగా.. వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. అనంతరం రతన్‌సింగ్ చిత్రపటానికి నివాళ్లర్పించారు.అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో మం డల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, ఎంపీటీసీ అంజయ్య, సర్పం చ్ కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, నాయకులు కృష్ణ, మాణిక్ ప్రభు,మున్యా నాయక్, జయరాం, జమ్లానాయక్, తాండాప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వేయి రూపాయలను వెంటనే వర్తింప చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మున్సిపల్ కార్మికులందరికీ పెంచిన రూ.1000ని వెంటనే వర్తింప చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమావేశాన్ని స్థానిక సుందరయ్య భవన్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. కార్మికులకు పెంచిన వేయి రూపాయలు నామమాత్రపు పెంపు మాత్రమే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. అనేక ఏండ్ల నుంచి మున్సిపాల్టీల్లో పని చేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేస్తామని, ఔట్‌సోర్సింగ్ విధానం లేకుండా రద్దు చేస్తామని చెప్పి.. అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం పద్ధతినే అవలంభిస్తున్నారని మండిపడ్డారు. కంటి తుడుపు చర్యగా వేయి రూపాయలు పెంచడం చాలా బాధాకరమన్నారు. ఈ పెంపు కూడా కేవలం సానిటేషన్ అని మెన్షన్ చేయడం కూడా సరికాదన్నారు. టౌన్ ప్లానింగ్, వాటర్ వర్క్స్, హరితహారం, కంప్యూటర్ ఆపరేటర్ ఎలక్ట్రిషన్ వివిధ విభాగాల్లో పని చేస్తున్నటువంటి వారందరికీ ఈ పెంపుదల జరగాలన్నారు. విభజించు, పాలించు అనే పద్ధతిలో వెయ్యి రూపాయలు శానిటేషన్ కార్మికులకే కాకుండా అందరికీ వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు, శ్రీనివాస్, సువర్ణ, నర్సింలు, రాజేష్ లక్ష్మీనారాయణ, నరసన్న మంజుల తదితరులు పాల్గొన్నారు.

శివ్వంటపేలో గ్రామసభ.. స్వచ్ఛభారత్

నవతెలంగాణ-పుల్కల్



చౌటకూర్ మండలంలోని శివ్వంపేట గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించి.. గ్రామంలోని పలు పురవీధుల్లో అధికారులు, పంచాయతీ కార్మికులందరూ కలిసి స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ లక్ష్మి మాట్లాడుతూ.. గ్రామాలకు నియమించబడిన ప్రత్యేక అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా తమకు కేటాయించిన గ్రామాలను ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ఎలాంటి లోపాలు రాకుండా గ్రామ ప్రజలకు కనీస వసతులైన మంచినీరు, మురికి కాలువల పరిశుభ్రత చూసుకోవాలన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉన్నప్పుడే గ్రామంలో ఎలాంటి రోగాలు రావన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శివలక్ష్మి, శివంపేట్ ఎంపీటీసీ కిరణ్ గౌడ్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

IN THE COURT OF PRL. JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY
E.P. NO. 114 OF 2022
IN
O.S. NO. 152 OF 2009

BETWEEN:
M/S.MARGADARSI CHIT FUND PVT. LTD.,
...Decree Holder
AND
MR. MD. RASHEED AHAMED and others
...Judgement Debtors

JDR.No.1 MR. MD. RASHEED AHAMED S/O MOHD.MAQSOOD AHMED A/A60 YEARS PLOT NO. 204 KAKATIYA NAGAR ASHOK-NAGAR SANGAREDDY DIST.

Take Notice that the Decree Holder filed the E.P for recovery of Rs. 14,685-00 (Rs. Fourteen Thousand Six hundred and eighty five only) before the Hon'ble Prl.Junior Civil Judge at Sangarewddy, and case is posted on 29.02.2024 for your appearence. You should appear or can engage an Advocate on your behalf to represent the matter, Orelse, case will be decided on the basic of the meterial available on records as pe law.

// **BY ORDER**//
B.SANJEEVA RDDY
COUNSEL FOR THE DECREE HOLDER
Cell: 9849503216, 8008984333

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY
OS.NO. 140 OF 2023

Between:
Sravanthi Sareddy
...Petitioner/Plaintiff
And
Gangula Harshavardhan Reddy and another
....Respondents/ Defendants

NOTICE

To,
Gangula Harshavardhan Reddy S/o. Late Narsimha Reddy, Aged about 42 years, Occ: Software Engineer, Blossom Heights, B Block, 306, Kollur, Sangareddy District-502003.

Take Notice that the above named plaintiff Sravanthi Sareddy filed the above suit for partition and separate possession in respect of the suit schedule property on the file of the Hon'ble II Additional District Judge, at Sangareddy against you. That the above case is posted to 26/03/2024 for your appearance and you make it convenient and appear before the Hon'ble II Additional District Judge, at Sangareddy on 26/03/2024 at 10.30 AM by in person or through Advocate to represent the case or else you will be set exparte and the case will be decided in your absence.

//**By Court Order**//
G.Hanumantha Reddy
Advocate, Sangareddy

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE, AT SANGAREDDY
I.A.NO. 137 OF 2022
IN
O.S NO. 345 OF 2022

Between:
K.Pramod & another
...Petitioner/Plaintiff
And
K.Nathanial & others
...Respondents/Defendants

TO
2. Dappu Manjula D/o. Laxmaiah Aged about 40Yrs, Oce: House wife R/o. H.No. 6-8-96, Shivaji Nagar, Sangareddy Town, Mandal & District.
...Respondent/Defendant No.9

NOTICE

Take notice that Petitioners/plaintiffs filed the above suit for partition and separate against the respondents/defendants before the said Hon'ble I Addl. Junior civil Judge at Sangareddy in O.S. No. 345 of 2022 and also filed an I.A.No. 137 of 2022 in O.S.No.345/2022 the case is posted on: 21-02-2024 for your appearance before the said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law

// **BY ORDER OF THE COURT**

KHAJA ARSHADUDDIN
Advocate
Sangareddy
Cell: 9390049627

సర్వేలను పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ -వెల్దుర్తి

జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం, ప్రజాపాలన దరఖాస్తులు వివరాల సేకరణ సర్వేలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం మండల పరిధిలో ఉప్పు లింగాపూర్ అక్కింపేట గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల వివరాలు సేకరణ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకం గ్యాస్ కోసం తప్పుగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి గ్యాస్ డెలివరీ రిసిప్ట్‌లో ఉన్న ఖాతా నెంబర్ పూర్తి వివరాలను సేకరించాలని సూచించారు. స్పష్టమైన సమాచారం ప్రజా పాలన ప్రత్యేక యాప్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ నెల 14 వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక అధికారులు గ్రామస్థాయి సిబ్బంది నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్పెషల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలకు వాటర్ ఫిల్టర్



నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం ప్రాథమిక పాఠశాల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో వాటర్ ఫిల్టర్‌లను ఎంపీపీ సిద్ధ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎల్లం మాట్లాడుతూ నస్కల్ పాఠశాలలకు సినీ హీరో సాయి ధరంతేజ్ వాటర్ ఫిల్టర్‌ను అందజేశారని, దానిని గురువారం ప్రారంభించామన్నారు. వాటర్ ఫిల్టర్ డొనేషన్ చేసిన సాయి ధరంతేజ్ కు పాఠశాల, గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు కూడా పాఠశాలకు గ్రామానికి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాతి లక్ష్మణ్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యం రెడ్డి, సాగరిక, ఉపాధ్యాయులు, దుర్గయ్య, బాలకృష్ణ, సంధ్య, రజిని, మన్మధ, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు రాజు, సంజీవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠరేపుతున్న తూప్రాన్ మున్సిపల్ అవిశ్వాసం

- భీష్మించుకు కూర్చున్న ఇరువర్గాలు
- బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటూ అసమ్మతి
- మరోవైపు కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహం
- కుంటుపడుతున్న మున్సిపల్ పాలన
- ఏంజరుగుతుందోనంటూ వేచి చూస్తున్న ప్రజలు



నవతెలంగాణ-మనోహరాబాద్

ఉత్కంఠను రేపుతున్న తూప్రాన్ మున్సిపల్ రాజకీయం. ఒక వైపు అవిశ్వాసం పెడుతామంటూ పది మంది కౌన్సిలర్లు ఒక వైపు కాగా మరో ఆరుగురు మరో వైపు ఉన్నారు. అవిశ్వాసం పెట్టడానికి 11 మంది అవసరం ఉండగా పది మందికి మరొకరు తోడవుతారనే ఆలోచనతో పది మంది కౌన్సిలర్లు వేచిచూస్తున్నారు. అలాగే ఆరుగురు కౌన్సిలర్ల నుంచి ఒకరిని బయటకు తీసుకువచ్చి తమ బలాన్ని పెంచుకోవాలని చూస్తున్న పదిమంది కౌన్సిలర్లు వేచిచూసే పరిస్థితి నెలకొంది. అటు నుంచి ఎవరు ముదుకు రాకపోవడంతో పది మంది కలిసి ఏంచేయలేని పరిస్థితి ఉండడంతో తూప్రాన్ మున్సిపల్‌లో పాలన కుంటుపడే అవకాశం ఏర్పడింది. దాంతో పాటు ఇరు వర్గాలుగా విడిపోయిన కౌన్సిలర్లు ఎప్పుడు అవిశ్వాసం పెడతారనే ఉత్కంఠతో ప్రజలు వేచిచూస్తున్నారు. తూప్రాన్ మున్సిపల్‌లో మొత్తం 16 మంది కౌన్సిలర్లు ఉన్నారు. అందులో ఒకరు మొదటి వార్డు కౌన్సిలర్‌గా గెలిచిన బొంది రాఘవెందర్‌గౌడ్ మున్సిపల్ చైర్మన్‌గా అందరి సహకారంతో ఎన్నికయ్యారు. కాగా మున్సిపల్ చైర్మన్ రాఘవెందర్‌గౌడ్ కౌన్సిలర్లను పట్టించుకోకపోవడంతో ఏకపక్ష నిర్ణయాలతో పాటు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న చైర్మన్‌కు వ్యతిరేకంగా పందిహేను మందిలో పది మంది కౌన్సిలర్లు ఒక్కటయ్యారు. అందులో ఇద్దరు కాంగ్రెస్ కాగా ఒక బీజేపితో పాటు ఏడుగురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే ఉన్నారు. చైర్మన్ ఒంటెద్దు పోకడలకు వ్యతిరేకంగా ఒకే పార్టీకి చెందిన వారైన తామే అసమ్మతితో ఉన్నట్టు వారు తెలుపుతున్నారు. బీఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీల వారు కూడా కలిసి రావడంతో చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలనే ఆలోచనతో అందరు కలిసి అసమ్మతిని వినిపించారు. దాంతో ఇరు వర్గాలుగా విడిపోయి అవిశ్వాసం పెట్టాలనే ఆలోచనతో అసమ్మతిని వినిపించారు. కాగా అవిశ్వాసం పెట్టడానికి పదకొండు మంది సభ్యులు అవసరం కావడంతో మరోకరికోసం వేచిచూస్తున్నారు. ఇలా సుమారు నెల రోజులు కావస్తుంది. ఇరు వర్గాల నుంచి ఇప్పటి వరకు ఇక్కడి నుంచి వెళ్లడం కాని అక్కడి నుంచి రావడం కాని జరక్కపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారింది. ఇరువర్గాలు భీష్మించుకు కూర్చోవడంతో అవిశ్వాసం పరిస్థితి ముందుకు సాగడం లేదు. దాంతో ఎవరు కూడా మున్సిపల్‌ను పట్టించుకోకపోవడంతో పాలన పూర్తిగా కుంటుపడినట్లు అయిందనే చెప్పాలి. పది మంది కౌన్సిలర్లకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రోత్సాహం ఉండగా ఆరుగురు మాత్రం బీఆర్ఎస్ పార్టీవైపే ఉంటూ మాజీ మంత్రి హరీష్‌రావ్ సూచనలను పాటిస్తున్నారు. ఇప్పటికైనా తూప్రాన్ మున్సిపల్‌పై బీఆర్ఎస్ కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాని దృష్టి సారించి మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్‌ల మధ్య సయోధ్యను కుదిర్చి మున్సిపల్‌లో పాలనను ముందుకు తీసుకెళ్లే పరిస్థితిని తీసుకువచ్చే విధంగా దృష్టి సారించాలని తూప్రాన్ మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

కేరళ ప్రభుత్వం పై బీజేపీ ప్రభుత్వం వివక్ష ఆపాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమాండ్



నవతెలంగాణ-మెదక్

కేరళ వామపక్ష ప్రభుత్వంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వివక్ష ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమాండ్ చేశారు. ఢిల్లీలో కేరళ వామపక్ష ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాకు సంఘీభావంగా గురువారం మెదక్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలపై వివక్ష ప్రదర్శిస్తుందన్నారు. ఇటీవల కేరళలో వరదలు వచ్చిన సందర్భంలో ఆ రాష్ట్రానికి వరద సహాయానికి పంపిన హెలికాప్టర్ బిల్లులను చెల్లించాలని నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ రాష్ట్రానికి రావాల్సిన గ్రాంట్లు నిలిపివేస్తుందని దుయ్యబట్టారు. కేరళలో ఒక ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో కుంభకోణం జరిగితే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని ఇరికించే కుట్ర చేసి అవినీతిని నిరూపించలేక అబాసుపాలైందన్నారు. కేరళలోని అయ్యప్ప దేవాలయంలో మహిళల పూజలకు సుప్రీంకోర్టు అనుమతి ఇవ్వగా, ఆ తీర్పును అమలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తే బీజేపి మత అల్లర్లు సృష్టించిందని ఆరోపించారు. ప్రపంచ గుర్తింపు పొందేలా పాలన చేస్తున్న వామపక్ష ప్రభుత్వానికి అన్ని శక్తులు సంఘీభావం తెలపాలని కోరారు. ఢిల్లీలో జరుగుతున్న ధర్నాకు తమిళనాడు ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా పాల్గొని సంఘీభావం ప్రకటిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.మల్లేశం, బస్వరాజు, కే.నర్సమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు గీత, కార్యకర్తలు జగన్, అజయ్, రాజిరెడ్డి, గౌతమ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు వాయిదా

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్

నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 8, 9న జరగాల్సిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహా సభలు అనివార్య కారణాల వల్ల వాయిదా పడ్డాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 13, 14వ తేదీలలో మహా సభలు జరుగుతాయని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ప్రముఖులు గమనించాలని ఆయన కోరారు.

తహశీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కె వెంకటాపూర్ గ్రామంలో ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్ సురేష్ కుమార్ ను గ్రామస్తులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామానికి ఇన్‌చార్జిగా ఉన్నందున గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. పారిశుద్ధ్యం, మంచినీటి విషయంలో కాని, వీధిలైట్లు సమస్యలు ఉన్నట్లయితే తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు ముత్యాల మధుసూదన్ రెడ్డి, రాజేష్, భాస్కర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వాళ్ళ కీర్తిని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్



నవతెలంగాణ-నార్సింగి

తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహాన్ని దుబ్బాకలో దుబ్బాక తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ ఇల్లెందుల రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నార్సింగి మండల టీడీపీ అధ్యక్షుడు మాజీ వార్డు సభ్యుడు బోయిని భూషణం పార్టీ కార్యకర్తలతో పాటు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఒక నాయకుడు ఎలా ఉండాలో ఎన్టీఆర్ జీవితం చూస్తే అర్థమవుతుందన్నారు. నేటి నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోచయ్య రమేష్, మహేష్, జహంగీర్ , శంకర్ గౌడ్, భాస్కర్ తదితరులు మండలం నుంచి పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-మనోహరాబాద్

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని మాజీ ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. తూప్రాన్ మండలం ఇమాంపూరం గ్రామానికి చెందిన గోదల వెంకటేష్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా మృతుడికి పార్టీ సభ్యత్వం ఉండడంతో పార్టీ నుంచి మంజూరైన రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును గురువారం మృతుడి భార్య సరితకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని వారితోనే పార్టీ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రమాద బీమా ద్వార కేవలం గజ్వేల్ నియోజక వర్గంలోనే 325 మంది కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద బీమా కింద రూ.2 లక్షల బీమా చెక్కును అందజేసినట్టు తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడవద్దన్నారు. రైతు బందు రైతు బీమా ద్వార రాష్ట్రంలో ఎంతో మంది రైతు కుటుంబాలను ఆదుకున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. గత పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలన్నీ ఆర్థికంగా బలోపేతమై అభివృద్ధిలో ఉన్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే రైతలకు సకాలంలో రైతు బందు, నాణ్యమైన ఉచిత విద్యుత్‌లలాంటి పథకాలను అందించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి అరవై రోజులు గడుస్తున్నా రైతులకు ఇప్పటి వరకు రైతు బందు ఇవ్వడంలేదన్నారు. రైతులకు సక్రమంగా విద్యుత్, పెన్షన్లు ఇవ్వడంలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణగౌడ్, కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, కిష్టారెడ్డి, అల్లాడి ఎల్లయ్య, సర్పంచ్‌లతో పాటు పొట్టొల్ల వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఐని సన్మానించిన మాజీ సర్పంచ్ అనిల్ కుమార్



నవతెలంగాణ-నిజాంపేట

రామాయంపేట సీఐ వెంకటేష్‌ను నిజాంపేట మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అనిల్ కుమార్ గురువారం సన్మానించారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్‌కు నూతనంగా వచ్చిన సీఐ వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దయాకర్, కె వెంకటాపూర్ మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సిద్ధ రాములు, బైండ్ల నందు, తదితరులు పాల్గొన్నారు.

వేద విద్యార్థులకు కిరాణ సామాను పంపిణీ



నవ తెలంగాణ-సిద్దిపేట

వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో తోట మణి పవన్ సతీమణి జయశ్రీ పుట్టిన రోజు సందర్భంగా శృంగేరి శంకర మఠంలో వేద విద్యార్థులకు కిరాణం సామాను పంపిణీ చేసినట్లు జోన్ చైర్మన్ చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అర్వపల్లి హరికిరణ్, సెక్రెటరీ బుక్క శివ సంతోష్, చకిలం రవి, నాగేందర్, దుర్గయ్య, తోట మణి పవన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా విడుదల



నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా తుది ఓటరు జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా గురువారం విడుదల చేశారు. మెదక్ జిల్లా పరిధిలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 4,42,891 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 9 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు, సర్వీస్ ఓటర్లు 126 మంది ఉన్నారని వెల్లడించారు. 2,13,460 మంది పురుష ఓటర్లు ఉండగా, 2,29,431 మంది మహిళా ఓటర్లు, 11 మంది థర్డ్ జెండర్స్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. 9 మంది ఎన్ఆర్ఐ ఓటర్లలో 8 మంది పురుషులు, 1 మహిళా ఓటరు ఉన్నారని, 126 మంది సర్వీస్ ఓటర్లలో పురుషులు 121 మంది, మహిళా ఓటర్లు 5 మంది ఉన్నారని తెలిపారు.

నియోజకవర్గాల వారీగా ఓటర్లు:

మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 274 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 1,03, 654 మంది పురుష ఓటర్లు, 1,13,089 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్స్ 5 మంది, 8 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు, 87 మంది సర్వీస్ ఓటర్లను కలుపుకుని మొత్తం 2,16, 743 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు.

నర్సాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 305 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 1,09, 806 మంది పురుష ఓటర్లు, 1,16,342 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్స్ 6 మంది, 1 ఎన్ఆర్ఐ ఓటరు, 39 మంది సర్వీస్ ఓటర్లను కలుపుకుని మొత్తం 2,26,148 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. మెదక్ జిల్లాలో 579 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.

ఎస్ఎస్ఆర్ - 2024 కార్యక్రమంలో భాగంగా జనవరి 22 వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తుది ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందని స్పష్టం చేశారు. తుది ఓటరు జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని బూత్ లెవెల్ అధికారుల వద్ద, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించే తహశీల్దార్ కార్యాలయాలలో, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

మాజీ ఉప సర్పంచ్ మాధవరెడ్డి సేవలు అభినందనీయం

నవతెలంగాణ-కౌడిపల్లి

మాజీ ఉపసర్పంచ్ మాధవరెడ్డి సేవలు అభినందనీయమని గ్రామస్థులు కొనియాడారు. గురువారం కొటాల పంచాయతీలోని లింగంపల్లి గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ మాధవరెడ్డిని శాలువాతో సన్మానించారు. గ్రామ పెద్దలు గౌర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పద్మయ్య, రమేష్ గౌడ్, మల్లేశం యాదవ్, యూత్ నాయకులు బచ్చల సుధాకర్, ప్రభాకర్, రాజు నాయక్‌లు మాధవరెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతో గత ఐదు సంవత్సరాలుగా కొట్టాల గ్రామపంచాయతీని ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో అభివృద్ధి పథంలో ముందుంచారని తెలిపారు. పారిశుద్ధం మంచినీటి సరఫరా, వీధి దీపాలు, సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు పనులు చేశారని తెలిపారు. సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మాణంలో ముందుంచారని వారు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ మాధవరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉప సర్పంచ్‌లకు న్యాయం జరిగిందని ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతి పైసాకు సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్‌కు చెక్ పవర్ ఉండడంతో నిధులు దుర్వినియోగం కాలేదన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తే లింగంపల్లి గ్రామపంచాయతీ అయ్యేదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలు ఉపసర్పంచిగా కొటాల గ్రామపంచాయతీకి సేవ చేసే అవకాశం ఇచ్చిన గ్రామస్తులందరికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ వార్డ్ మెంబర్లు తిమ్మాపురం స్రవంతి, మంగలి సురేఖ, బాకీ జయమ్మ, ఫిరంగుల యశోద, గట్ల శ్రీనివాస్ రెడ్డి, కేతావత్ జేహార్, పిచ్చకుంట్ల మంజుల, ప్రవీణ్ లకు పంచాయతీ కార్యదర్శి మల్లేశం గ్రామ పెద్దలు శాలువాలతో సన్మానించారు.



ఆయిల్ ఫామ్ పంటలను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల పరిధిలో ఉప్పు లింగాపూర్ హకీంపేట గ్రామాల్లో ఆయిల్ ఫాం పంటలను గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ రైతులు ప్రత్యమ్నాయ పంటల సాగుపై ఆలోచన చేయాలన్నారు. రైతులకు లాభాలు తెచ్చిపెట్టే ఆయిల్ ఫామ్ పంటలను ప్రోత్సహించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మంచి దిగుబడితో పాటు లాభాలను కూడా ఆయిల్ ఫామ్ పంట ద్వారా ఆర్జించవచ్చన్నారు. ప్రభుత్వం అనేక రకాల సబ్సిడీలను ప్రోత్సకాలను అందిస్తుందని తెలిపారు. సాగు ద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ వేసిన రైతులతో మాట్లాడారు. ఆయిల్ ఫామ్ పంటలో ఉండే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ ఫామ్ సాగు కి అనువైన నేలలు ఉన్నాయని ఆసక్తి గల రైతులు సంబంధిత ఉద్యానవన శాఖ అధికారి ఆయిల్ ఫామ్ ఫీల్డ్ అసిస్టెంట్ ఏవో దగ్గర దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడిలో భాగంగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ అధిక లాభాలు పొందాలని రైతులను ప్రోత్సహించాలని సూచించారు. సరైన యాజమాన్యం సాగు పద్ధతులు పాటించి ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి డి నరసయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, క్లస్టర్ లెవెల్ ఉద్యాన అధికారులు ఆయిల్ ఫామ్ కంపెనీ జిల్లా మేనేజర్, సిబ్బంది మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారి, మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ రమేష్

నవతెలంగాణ-మెదక్



తెలంగాణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం జరిగే కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రమేష్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ తెలంగాణ గురుకులలో 5వ తరగతి ప్రవేశాల కోసం జరిగే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఈ నెల 11వ తేదీన ఉదయం 11 నుంచి 1 గంటల వరకు జరుగుతుందన్నారు. టిఎస్‌ఆర్డబ్ల్యూ, టిటిడబ్ల్యూఆర్, ఎంజెపిబిటిసి డబ్ల్యూఆర్, టిఆర్ఈఐలలో ఐదవ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా రామాయంపేట, కొల్చారం, తూప్రాన్, తునికి, మెదక్‌లో రెండు కేంద్రాలు మొత్తం 6 కేంద్రాలలో 2540 మంది విద్యార్థులు పరీక్ష హాజరవుతున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు సకాలంలో హాజరై పరీక్ష రాయాలని కోరారు. విద్యార్థులు ఎవరైనా ఇంకా హల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోకపోతే వెంటనే దగ్గరలోని మీసేవ, ఇంటర్ నెట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థులకు త్రాగునీరు, వసతులు, వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, గురుకుల అధికారులు వరలక్ష్మి, సరళ, స్వాతి, విక్రమ్, నర్సింహరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10న సబ్ జూనియర్ కబడ్డీ జట్ల ఎంపికలు

నవ తెలంగాణ-సిద్దిపేట : సిద్దిపేట మిని స్టేడియం గ్రౌండ్‌లో ఈ నెల 10వ తేదిన ఉదయం 10 గంటలకు జిల్లా బాల బాలికల సబ్ జూనియర్ కబడ్డీ జట్ల ఎంపికలు నిర్వహించనున్నామని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివ కుమార్‌లు తెలిపారు. గురువారం వారు పట్టణంలో మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి 19 వరకు సూర్యపేట్ జిల్లా మల్లారెడ్డి గూడెంలో 33వ సబ్ జూనియర్ చాంపియన్షిప్ పోటీలు జరుగనున్నాయని తెలిపారు. ఈ పోటీలకుగాను జిల్లా తరపున ఆడే టీమును ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు, బోనాఫైడ్, పాస్‌పోటోతో పాటు రూ 50లు చెలించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. బాలురు, బాలికలు 55 కిలోలలోపు ఉండాలని, 16 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. పూర్తి వివరాలకు శ్రీకాంత్-9550849409, మహేష్ 88857 28286 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుంట సత్యం, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అక్రమ సరఫరా చేస్తున్న ఇద్దరిపై కేసు

నవ తెలంగాణ-దుబ్బాక : ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని ప్రజల వద్ద తక్కువ ధరకు కొని అక్రమంగా సరఫరా చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదయింది. ఈ ఘటన దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం జరిగింది. దుబ్బాక సీఐ పీ.శ్రీనివాస్, ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామంలోని బుడగ జంగాల కాలనీ సమీపంలో వాహన డ్రైవర్లు మోతె శ్రీనివాస్, పస్తం వెంకటేష్‌లు తమ వాహనాల్లో 36 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కలిగి ఉన్నట్లు గుర్తించారు. శ్రీనివాస్, వెంకటేష్‌లను అదుపులోకి తీసుకొని రెండు వాహనాలను దుబ్బాక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సివిల్ సప్లై ఆఫీసర్ స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని సీఐ తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీది నీచమైన చరిత్ర

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

నవ తెలంగాణ-సిద్దిపేట



గత 20 ఏళ్ల నుంచి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చెప్పిందే వేదం అన్నట్లుగా ప్రతిపక్షాలను సైతం బెదిరించి, డబ్బులు ఇచ్చి పార్టీలో చేర్పించుకుంటున్న నీచమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉండి, ఒక్కసారి అధికారం కూలిపోవడంతో బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. అధికారం కోసం ఆరాట పడుతున్నారన్నారు. సిద్దిపేటకు మైనంపల్లి హనుమంతరావు వస్తే మీరేందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మీ హయాంలో భార్యలకు పదవులు ఇస్తే ఆ స్థానంలో వారి భర్తలు పెత్తనం చెలాయించలేదా అని అన్నారు. సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ మంజుల భర్త రాజనర్సు, సిద్దిపేట వ్యవసాయ కమిటీ చైర్మన్ విజిత భర్త మచ్చ వేణుగోపాల్ రెడ్డి పెత్తనం ఎందుకు చలాయించారన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడితే ఇక ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్, యువజన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్, నిశంత్ గౌడ్, ఇమ్రాన్, గోపాల్, కృష్టారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫైరింగ్ ప్రాక్టీస్‌తో వ్యూహాత్మక నైపుణ్యాలు అలవడుతాయి

సీపీ. డాక్టర్ బి. అనురాధ

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్



వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ద్వారా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వ్యూహాత్మక నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడంతో పాటు వ్యూహాత్మకంగా ఆలోచించడం నేర్పించబడుతుందని సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. గురువారం నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఫైరింగ్ ప్రాక్టీస్ రేంజ్‌లో ఆమె పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కాగా అడిషనల్ డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాసరావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు సతీష్, రమేష్, సురేందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి తదితరులు 9 ఎంఎం పిస్టల్, రివాల్వర్, ఎస్ ఎల్ ఆర్ వెపన్స్‌తో ఫైరింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసులు ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వహించాలన్నారు. ఈ శిక్షణలో సమీపం నుంచి ప్రత్యర్థిని ఎదుర్కోవడం, ముష్కరులను నిరాయుధులను చేయడం, వ్యూహంగా మారి తలపడడం, స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాలను నేర్పించడం జరుగుతుందన్నారు.

రైతుల మేలు కోసమే సేవా కేంద్రం

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేపూర్ మండల కేంద్రంలో కామన్ సర్వీస్ సెంటర్ ప్యాక్స్ కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డితో కలిసి కామన్ సర్వీస్ సెంటర్ పాక్స్ కేంద్రాన్ని జగదేపూర్ పట్టణంలో ప్రారంభించిన మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సెంటర్ ద్వారా ప్రజలకు మరియు ముఖ్యంగా రైతులకు అన్ని రకాల ఆన్లైన్ సదుపాయాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంటేరు సుధాకర్ రెడ్డి ,ఎంపీపీ బాలేశం గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ అలాటి ఇంద్రసేనారెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, రామకృష్టారెడ్డి, బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ మండలం అధ్యక్షుడు రచర్ల నరేష్ , ఇటిక్యాల గ్రామ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్తా, పీర్లపల్లి సర్పంచ్ యాదవ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, మండల కో ఆప్షన్ ఇక్బాల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు ఉప సర్పంచులు గ్రామ కమిటీ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు సీఎం చిత్రపటం అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, గుండా శంకర్ గుప్తా, జితేందర్ రెడ్డి అందజేశారు. తహశీల్దారు కార్యాలయంలో చంద్రశేఖర్ రావుకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.దీపాకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు, కిశోర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

మూఢనమ్మకాల బారిన పడవద్దు



నవతెలంగాణ-నంగునూరు

మూఢనమ్మకాల బారిన పడవద్దని సిద్దిపేట రూరల్ సీఐ యం.శ్రీను తెలిపారు. రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఘణపూర్ గ్రామంలో పోలీస్ కళా బృందంతో గురువారం రాత్రి కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. రాజగోపాల్ పేట ఎస్ఐ మోహన్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ ఈ టెక్నాలజీ ప్రపంచంలో బాణామతి వాళ్ళు చేశారు.. వీళ్ళు చేశారు.. అంటే నమ్మవద్దని, ఏదైనా అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రిలో చూపించుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, సైబర్ నేరాల పాటలు, సీడీల ద్వారా కళాబృందం సభ్యులు బాలు, రాజు, రవీందర్, తిరుమల, పాటల, నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జటిలంగా మారిన ఇళ్ల పంపిణీ

- లబ్ధిదారుల రాస్తారోకో ఎఫెక్ట్
- సర్వే ప్రారంభించిన రెవెన్యూ బృందాలు

నవతెలంగాణ- గజ్వేల్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని మాజీ సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్‌లో గత నెల 30న లబ్ధిదారులు రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవిన్యూ, పోలీసు శాఖల అధికారులు గురువారం సర్వే ప్రారంభించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి మొత్తం 1,250 ఇళ్ల మోడల్ కాలనీని మంజరు చేశారు. ఈ కాలనీ 156 బ్లాకులుగా ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఒక్కో బ్లాకులో కింద నాలుగు, పైన నాలుగు రెండు ఫ్లోర్లుగా నిర్మాణం జరిగింది. ఒక్కో ఇల్లు 570 చదరపు గజాల విస్తీర్ణంలో కాలనీలో అన్ని రకాల వసతులను కల్పించారు. కానీ పంపిణీ వ్యవహారం ఏళ్ల తరబడి నానుతూ వస్తున్నది. వివిధ రకాల ఆందోళనల తర్వాత 2023 మార్చి 21న డ్రా నిర్వహించి 1100 మందిని ఎంపిక చేశారు. మోడల్ కాలనీలో 1250 ఇండ్లు ఉన్నా.. భూ నిర్వాసితులు, ఆస్తులు కోల్పోయిన వారిని గుర్తించి, పట్టణ పేదలకు మాత్రం 1100 ఇవ్వాలని నిర్ణయించి ఎంపిక చేశారు. కానీ ప్రస్తుతం ఆ కాలనీలో తాత్కాలికంగా నివాస ముంటున్న మల్లన్నసాగర్ నిర్వాసితులను ఖాళీ చేయించి, 1100మందికి గృహ ప్రవేశాలు చేయించడం అధికారులకు తలకు మించిన భారంగా మారింది.

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 'డబుల్' ఇండ్ల పంపిణీ సమస్య రోజురోజుకూ జటిలమవుతుంది. సమస్యలు పరిష్కరించేవరకు ఇండ్లు ఖాళీ చేసేదిల లేదని అందులో తాత్కాలికంగా నివాసముంటున్న మల్లన్నసాగర్ నిర్వాసితులు ఖరాఖండిగా చెబుతున్నారు. మరోవైపు ఎంపికైన లబ్ధిదారులు గృహ ప్రవేశాల కోసం ఆందోళన బాట పట్టారు. తాజాగా ఈ సమస్య పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయి సర్వే ప్రారంభించారు. ప్రధానంగా మల్లన్నసాగర్ నిర్వా సితుల సమస్యలను తెలుసుకునేందుకు ఈ సర్వే జరుగుతోంది.



కొనసాగుతున్న సర్వే

లబ్ధిదారుల వరుస ఆందోళన కార్యక్రమాల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం ఈ సమస్యను కొలిక్కి తీసుకురావడానికి వారం రోజులుగా క్షేత్రస్థాయి. సర్వే చేపడుతోంది. కాలనీలో తాత్కాలికంగా నివాసముంటున్న మల్లన్నసాగర్ నిర్వాసితుల్లో ఎవరెవరికి ఏయే సమస్యలు ఉన్నాయి? ఇండ్లు, ప్లాట్ల కేటాయింపు జరిగిండా? లేదా? ఇతర ప్యాకేజీ సమస్యలు ఉన్నాయా? వారు ఇంకా ఎందుకు డబుల్ ఇళ్లలోనే నివాసముంటున్నారు? అనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముంపు గ్రామమైన ఏటిగడ్డ కిష్టాపూర్లో తహశీల్దార్ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో రెవెన్యూ యంత్రాంగ సర్వే చేపడుతోంది.

పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేవరకు ఈ ఇండ్లను ఖాళీ చేయమని మల్లన్నసాగర్ నిర్వాసితులు మొండికేయడమే ఇందుకు కారణం. ఇకపోతే డబుల్ ఇండ్ల పథకం కోసం ఎంపికైన తమకు వెంటనే గృహప్రవేశాలు చేపట్టాలని లబ్ధిదారులు మరోవైపు ఆందోళన బాట పట్టారు. ఈ క్రమంలోనే గత నెల 30న పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ధర్నా, రాస్తా రోకో చేపట్టిన సంగతి తెల్పింది. ఈ నెల 2న ఆర్డీఓ కార్యాలయం వద్ద లబ్ధిదారులు ధర్నా చేపట్టారు.



మిగతా ముంపు గ్రామాల్లోనూ.. ఇప్పటివరకు 500 కుటుంబాలకు సంబంధించిన క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయినట్లుగా తెలుస్తోంది. మిగతా ముంపు గ్రామాలు ఎర్రవల్లి, పల్లె పహాడ్, సింగారం, బ్రహ్మణ బంజేరుపల్లి, లక్ష్మాపూర్ తదితర గ్రామాల్లోమా మరో 7 వేల కుటుంబాలకు సంబంధించిన క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తున్నారు. బృందాలను పెంచి ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి అధికారులు ముందుకుసాగుతున్నారు. దీని ద్వారా సమస్యలపై స్పష్టత వస్తే.. ఎలాంటి కారణాలు లేకుండా తాత్కాలికంగా నివాసముంటున్న వారిని ముందుగా కాలనీలోంచి వెంటనే ఖాళీ చేయించడానికి చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారు. అదేవిధంగా ఇతర సమస్యలపై కూడా అధ్యయనం చేసి వెంటనే పరిష్కారానికి అవకాశముందా? ఆర్థిక అంశాలపై ముడిపడి ఉన్నాయా? అనే అంశంపైనా స్పష్టత కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బాల్క సుమన్ మాట్లాడడం సిగ్గుచేటని టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి దాసరి రాజులు అన్నారు. ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోరు ఉందని రేవంత్ రెడ్డిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే దాడులు చేస్తామని హెచ్చరించారు. అధికారం పోవడంతో బాల్క సుమన్ మతిస్థిమితం తప్పి ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఇక నుంచి నువ్వు ఎక్కడ కనపడినా ఎన్ఎస్‌యుఐ నాయకులు అడ్డుకుంటారన్నారు. నీ అహంకార మాటలను, నువ్వు చేసిన అక్రమ పనులను ప్రజలు గ్రహించి నిన్ను ఓడగొట్టి ఇంట్లో కూర్చోపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండలవాడి సతీష్, బడికోల్ రాకేష్ యాదవ్, పిల్లి మహేష్, రఘుపతి, అనిల్ రెడ్డి, సాయి చరణ్, పిట్ల అర్జున్, సాజిద్, మొగిలి రాకేష్, చెక్కిల్ల తరుణ్ గౌడ్, మొగులోజి భానుప్రకాశ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు చెల్లించాలి

- వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-నంగునూరు

వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు చెల్లించాలని అవుట్ సోర్సింగ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోలసతీష్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం నంగునూరు మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని నిరసన తెలుపుతూ డాక్టర్ శివకుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నప్పటికీ అవి కూడా రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో నిత్యావసర సరుకులు కూడా కొనలేని స్థితిలో ఉన్నామని వాపోయారు. తమ బాధలను గుర్తించి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న వివిధ రకాల ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, స్వామి, బాల్ లక్ష్మీహరిత, పర్శరాములు, చంద్రం, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదంపై హర్షం

- సామాజిక కార్యకర్త దేశబోయిని నర్సింహులు



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదం తెలపడంతో సామాజిక కార్యకర్త, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు హర్షం వ్యక్తం చేశారు. 1931లో భారతదేశంలో జనాభా గణనలో భాగంగా నాటి బ్రిటీష్ ప్రభుత్వం కులగణనను నిర్వహించిందని, స్వతంత్ర భారతదేశంలోని ప్రభుత్వాలు బీసీల ఆర్థిక అభివృద్ధికి ఇంకా ఆనాటి గణాంకాలు డేటానే ఉపయోగిస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇంత వరకు కులగణన జరగలేదని, ఇటీవల కాలంలో బీహార్, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు మాత్రం కులగణన చేసి సర్వే ఫలితాలను వెల్లడించాయని తెలిపారు. ఎన్నికల సమావేశాల్లో కులగణనపై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం కట్టుబడి ఆ దిశగా క్యాబినెట్ సమావేశంలో ఆమోదించడం ఆనందంగా ఉందన్నారు. అందుకు అనుసరించాల్సిన విధానాల అధ్యయనంతో బిల్లు రూపొందించి బీసీలకు మేలు జరిగేలా చూడాలని దేశబోయిని నర్సింహులు కోరారు.

గృహా జ్యోతి పథకం కోసం వివరాల సేకరణ



నవతెలంగాణ-మర్కుక్

గృహ జ్యోతి పథకం కోసం ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నంబర్‌ను సంబంధిత అధికారులకు ఇవ్వాలని పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ పాములపర్తి తిర్మల్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అమలు కోసం భాగంగా విద్యుత్ సిబ్బందితో కలిసి మీటర్, లబ్ధిదారుల విద్యుత్ వినియోగం వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు అండ కనకయ్య గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మానర్సింలు లక్ష్మణ్, తదితరులున్నారు.

పుస్తెమట్టెల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ వనిత వారి అధ్వర్యంలో దోంతుల వెంకటలక్ష్మి వీరేశం దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన మౌనిక వివాహానికి పుస్తెమట్టెలు, చీర, గాజులు అందించామని అధ్యక్షురాలు వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండూరి మాధవి, కోశాధికారి చింత రజిని, పిఆర్‌ఓ సోమ మంజుల, పట్టణ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు పుల్లూరి సుష్మ, మర్యాల వీరేశం , సోమ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసుపై సమగ్ర విచారణ జరిపాలి



నవతెలంగాణ-నంగునూరు

హత్య కేసుపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని యాదవ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఘణపూర్ గ్రామానికి చెందిన యాదవ సంఘం జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ బండి వెంకటయ్య యాదవ్ మృతి పట్ల నంగునూరు మండల యాదవ సంఘం నాయకులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బండి వెంకటయ్యను దారుణంగా హత్య చేసి చంపేశారన్నారు. హత్య కేసుపై సమగ్ర విచారణ జరిపి నిందితులు ఎంతటి వారైన కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు వడితం కిరణ్ కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వర్దోలు వేణు చక్రవర్తి, మాజీ అధ్యక్షులు గుండెలి రాజయ్య, పరమాండ్ల మల్లేశం, చెలికాని మల్లేశం, బొల్లు తిరుపతి, ఉల్లి చిన్న మల్లయ్య, బొల్లు రవి, కందబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-సిద్దిపేట

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరిప్రియ నగర్ శ్రీఅభయాం జనేయ దేవస్థాన కమిటీ, డెవలప్మెంట్ కమిటీ సౌజన్యంతో గురువారం సిద్దిపేటలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 320 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ దేవస్థాన కమిటీ అధ్యక్షులు రామ్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటే అన్ని విధాలుగా ఉన్నట్లేనన్నారు. లైన్స్ క్లబ్, మెడికేర్ రిచ్ సూపర్ హాస్పిటల్ వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరవింద రెడ్డి, లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ గంప రమేష్, లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నిర్మల రాణి, కోఆర్డినేటర్ దాసరిపల్లి జోజి, చైర్మన్ లగిశెట్టి నర్సింహులు, డెవలప్మెంట్ అథారిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, కే.నరసింహారెడ్డి, టీ.హనుమంత రెడ్డి, సిహెచ్ రవీందర్ రెడ్డి, ఎం జనార్దన్ రెడ్డి, రిటైర్డ్ ఎమ్మార్వో బూర మల్లేశం, కిషన్ రెడ్డి, నరసింహారెడ్డి, నాగయ్య, పద్మా రెడ్డి, టి రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, హాస్పిటల్ ఎండి ఆనంద్ కుమార్, డాక్టర్స్ బృందం పాల్గొన్నారు.

తండాకు బస్సు సౌకర్యం పట్ల 'పొన్నం'కు కృతజ్ఞతలు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలోని కపూర్ నాయక్ తండాకు బస్సు సౌకర్యం కల్పించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. తండావాసుల కోరిక మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి కపూర్ నాయక్ తండాకు బస్సు వేయాలని ఆదేశించారు. వెంటనే స్పందించిన ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు గురువారం కపూర్ నాయక్ తండాలో బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నుంచి నందారం, బాల్ నాయక్ తండా, పూసల తండా, తుక్కి తండా, కొత్త తండా, దుదియా నాయక్ తండా, మంగ్య నాయక్ తండా చివరికి కపూర్ నాయక్ తండాకు ప్రతిరోజు బస్సు ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ అడగ్గానే తండాకు బస్సు సౌకర్యం కల్పించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ తండాలోని విద్యార్థులు, మహిళలు బస్సును ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య సింగిల్ విండో డైరెక్టర్లు బుర్ర ప్రభాకర్, బండి కుమార్, మాజీ ఎంపీటీసీ బానోతు భాస్కర్ నాయక్, సీనియర్ నాయకులు గుగులోతు రాజు నాయక్, వెన్న రాజు, వాసాల లింగయ్య, శ్రీనివాస్ యాదవ్, అజ్మీర వీరన్న అనిల్, మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

- ఇల్లందుల రమేష్ గుప్తా



నవతెలంగాణ-దుబ్బాక

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్)కు భారతరత్న ఇవ్వాలని టీడీపీ మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ ఇల్లెందుల రమేష్ గుప్తా డిమాండ్ చేశారు. కూడు, గుడ్డ, నివాసం అన్న నినాదాలతో బడుగు, బలహీన వర్గాల పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్టాండ్ ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని టీడీపీ శ్రేణులతో కలిసి రమేష్ గుప్తా గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్, దుబ్బాక మాజీ సర్పంచ్ దివంగత శ్రీరామ్ వెంకటేశ్వర్లు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామాల్లో పట్టిపీడిస్తున్న పటేల్, పట్వారి వ్యవస్థలను రద్దు చేసి మాండలిక వ్యవస్థను తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. 37 మంది ఎంపీలతో పార్లమెంట్‌లో ప్రతిపక్ష హోదా సాధించిన చరిత్ర టీడీపీదేనని గుర్తు చేశారు. టీడీపీ మెదక్ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆకుల రాములు, సంబగా లక్ష్మణ్, బీసీ సెల్ జిల్లాధ్యక్షులు పెంబర్తి భాస్కర్, దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు ర్యాకం రవీందర్, ఉపాధ్యక్షుడు బురు బాబు, దుబ్బాక మండలాధ్యక్షుడు రాగుల శంకర్ గౌడ్, దమ్మగోని అంజాగౌడ్, పాషికంటి సత్యం, దాసరి మల్లయ్య, జీడిపల్లి లింగం, పులిగారి రమేష్ గౌడ్, మహమ్మద్ జహంగీర్, కూరాకుల మహేష్, బోగిని భూషణం, బండారి పోచయ్య, పెరుమాళ్ళ నర్సింలు, సిద్దుల ఎల్లయ్య, నర్సింలు పలువురు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పాతర పెడుతున్న కాంగ్రెస్

- ప్రొటోకాల్ ఉల్లంగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రొటోకాల్ ఉల్లంఘిస్తూ ప్రజాస్వామ్యాన్ని పాతర పెడుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మల్లన్న సాగర్ నుంచి దుబ్బాక కాలువకు సైతం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు లేకుండానే ఇంచార్జి మంత్రి నీటిని విడుదల చేశారని ఆరోపించారు. మల్లన్నసాగర్ నీటిని కూడవెల్లి వాగులోకి సైతం ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జులు నీటిని విడుదల చేసి ప్రొటోకాల్ ఉల్లంఘించారన్నారు. గతంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హయాంలో మంజూరైన పలు అభి వృద్ధి పనులను రద్దు చేశారని, వాటినే కొత్తగా మంజూరు చేసి కొబ్బరి కాయలు కొడుతున్నారన్నారు. ఏ హెూదాలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారని ప్రశ్నించారు. ప్రొటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో కో అప్షన్ సభ్యులు ఎండీ కలీ మోద్దీన్, ఎంపీటీసీ వేల్పుల స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు మంగ నర్సింహులు, సుతారి రమేష్, మాష్టి కనకయ్య, చెరుకు లక్ష్మారెడ్డి, సుభాష్ గౌడ్, అనిల్, అబిద్ హుస్సేన్, నరేందర్ గౌడ్, చిప్ప నర్సింహులు, భాస్కర్ గౌడ్, మంతురి రమేష్, లక్ష్మణ్ గౌడ్, ఎంగలి రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

- మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్ద బోయిన కిష్టయ్య సంవత్సరం క్రితం చేపలు పడుతుండగా ప్రమాద వశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. మృతుడికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున గురువారం మృతుని కుటుంబ సభ్యులకు రూ.2లక్షల ప్రమాదబీమా చెక్కును ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్‌లతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడానికి ప్రమాద భీమా సౌకర్యాన్ని కేసీఆర్ కల్పించారన్నారు కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, ఆపదలో అండగా ఉంటామన్నారు. ఎల్లమ్మతల్లి, అంజనేయ, శివాలయాలను దర్శించుకున్నారు. గ్రామానికి చెందిన గుర్రాల యాదగిరి ఇంట్లో చోరి జరిగిన విషయాన్ని తెలుసుకొని బాధితుల కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాచారం ఆలయ మాజీ చైర్మన్ హరిపంతులు, రాజేష్ గౌడ్, బీఆర్ఎస్ మర్కుక్ మండల ఉపాధ్యాక్షులు సిలివేరి కిష్టాగౌడ్, నరేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తాడూరు స్వామి, శ్రీనివాస్, రాజేష్ గౌడ్, మహేష్, జుట్టు సుధాకర్, చెక్కల రాములు, చంద్రయ్య, పొచ్చగౌడ్, కర్రోల్ల నర్సింలు, పోచి నర్సింలు, మేర వెంకటేశం, శ్రీనివాస్ గౌడ్, గణేష్, శ్రీనివాస్, బాలస్వామి, తదితరులున్నారు.

ఏడాదికి ఒక రోజే దత్త దర్శనం

- జాతరకు ముస్తాబైన దత్తాత్రేయ ఆలయం
- మునులు తపస్సు చేసిన బండ
- పాలమాకులలో వేడుకగా బండమీది జాతర



నవతెలంగాణ-నంగునూరు

ప్రతియేట మాఘ అమావాస్య రోజున పాలమాకులలో జరిగే బండమీది జాతరకు దత్తాత్రేయుని ఆలయం ముస్తాబైంది. నాలుగు గ్రామాల శివారులో ఉన్న ఆలయాన్ని సంవత్సరానికి ఒకరోజు మాత్రమే తెరిచి సాయంత్రం మూసివేయడం ఇక్కడి ప్రత్యేకత. ఆలయ ప్రాంగణంలో హరి నామం ఆకారంలో వెలసిన పవిత్ర గుండంలో స్నానం చేసి స్వామిని దర్శనం చేసుకుంటే పీడ బాదలు తొలుగుతాయని గ్రామస్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ దర్మకర్తలు చీకోటి వంశస్తులు, గ్రామస్తులు తెలిపారు. పాలమాకుల గ్రామ శివారులో వేల సంవత్సరాల కిందట మునుల బండపై దత్తాత్రేయుని ఆలయాన్ని నిర్మించారు. స్నాన, జపాలు, పూజలు చేసుకునేందుకు ఆలయ సమీపంలో రెండు నీటి గుండాలను తవ్వించినట్లు తెలుస్తోంది. కాలక్రమేనా ఆలయం శిథిలావస్థకు చేరడంతో చీకోటి వంశస్తులు ఆలయాన్ని తిరిగి పునరుద్ధరించారు. ఆలయ దర్మకర్తలు నాటి నుంచి నేటి వరకు ప్రతియేట మాఘ అమావాస్య రోజున ఉదయాన్నే గుడి తెరిచి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యం సమర్పించడంతో జాతర ప్రారంభమౌతుంది. చీకటి పడగానే పూజలు నిర్వహించి ఆలయాన్ని మూసివేయడంతో మళ్లీ స్వామి వారిని దర్శించుకోవాలంటే సంవత్సరం వరకు వేచి చూడాల్సిందే.

దత్తాత్రేయ ఆలయ ప్రత్యేకతలు

ఆలయానికి తూర్పు దిశలో పాలమాకుల, ఉత్తరాన రాజగోపాల్ పేట, దక్షిణం వైపు వెంకటాపూర్, పడమర దిక్కున ముండ్రాయి నాలుగు గ్రామాల సరిహద్దులో దత్తక్షేత్రం ఉండడం అక్కడి ప్రత్యేకత. అనారోగ్యానికి గురైన వారు స్వామివారి నామం ఆకారంలో ఉన్న గుండంలో స్నానం చేసి ఆలయం వద్ద 21 రోజులు నిద్రిస్తే వ్యాధులు తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని గ్రామస్తులు తెలిపారు. రాజగోపాల్ పేట సరిహద్దులో ఉన్న ఎతైన గుబ్బడిగుట్ట పైకి ఎక్కిచూస్తే చిన్నకోడూరు మండలంలోని శనిగరం చెరువు స్పష్టంగా కనిపించడమే కాకుండా ప్రకృతి అందాలతో సుందర దృశ్యాలు కనువిందు చేస్తాయి. అలాగే దత్తాత్రేయ ఆలయానికి సమీపంలో కొలువైన మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటే సకల శుభాలు కల్గుతాయని మహిళల నమ్మకం.

బీఆర్ఎస్ దమనకాండను ఎదిరించడానికి కాంగ్రెస్ సిద్ధం

- మైనంపల్లితోనే ప్రారంభం
- యువజన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

గత దశాబ్ద కాలంగా సిద్దిపేట జిల్లాలో చేసిన దండయాత్ర అరాచకాలను దౌర్జన్యాలను ఎదిరించడానికి మైనంపల్లి హనుమంతరావు సిద్ధపేటకు వచ్చారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్, సోషల్ మీడియా సిద్దిపేట ఇన్చార్జి సుదీర్ రెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో జరిగిన అరాచకాలు నియంతృత్వం బానిస బతుకుల నుంచి విముక్తి పొందటానికి బీఆర్ఎస్ పార్టీ నుంచి మైనంపల్లి హనుమంతరావు బయటకు వచ్చారని తెలిపారు. గజ్వేల్‌లో ఉద్యమ ద్రోహులు ఎవరో ప్రజలకు స్పష్టంగా తెలుసని, గజ్వేల్‌లో ఉద్యమం కోసం మొదటి జెండా పట్టుకొని సొంత పెన్షన్ డబ్బులు పెట్టి ఉద్యమాన్ని ముందుకు నడిపించిన ఒంటేరు నారాయణరెడ్డికి చేసిన మోసం ఘన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు. ఒక నాయకుడు తన చైర్మన్ పదవి కోసం తన సొంత పార్టీలోని ఎంతమంది నాయకులను అణగదొక్కారో తెలుసన్నారు. మైనంపల్లి హనుమంతరావు దండయాత్రతో బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ఇక నుంచి కాంగ్రెస్ నాయకుల దండయాత్ర ప్రారంభమవుతుందని వారు చెప్పారు. దండయాత్ర ఎలా ఉంటుందనేది మైనంపల్లి చూపించారని వారు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బాల గౌడ్, శ్రీగిరిపల్లి గణేష్, మొహమ్మద్ రైజ్ తదితరుల పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జెడ్పీ సీఈవో



నవతెలంగాణ-నంగునూరు

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం పనులను సిద్దిపేట జిల్లా పరిషత్ సీఈఓ రమేష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో పారిశుద్ధ్య పనులను, రికార్డులను తనిఖీ చేశారు. పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని గ్రామ ప్రత్యేక అధికారి వి.ప్రభాకర్ రావు తెలిపారు. పంచాయితీ కార్యదర్శి మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ గురువారం ఉపాధ్యాయులు సన్మానించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సర్పంచ్‌గా ఎన్నో రకాల సహాయ సహకారాలు అందించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు భాస్కర్‌కు పుష్పగుచ్చాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు భాస్కర్ సేవలను కొనియాడారు. భాస్కర్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన శాయ శక్తుల కృషి చేశానని, ఇక ముందు కూడా తన వంతు సహాయం చేస్తానన్నారు. పదవ తరగతి పరీక్షల్లో 10 జి పి ఏ సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశం, ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, నరహరి ప్రసాద్, రమేష్, వందనా, భూజాత, రమణారావు , పద్మా రెడ్డి , విద్యాధర్ రెడ్డి , నాగేశ్వరరావు, సంతోష, రజినీ, సిద్ధయ్య, భ్రమరాంబ, కృష్ణ, శ్రీలత విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులున్నారు.

శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-దుబ్బాక

పది పరీక్షల్లో విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ సూచించారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గురువారం దుబ్బాక మండల పరిధిలోని పెద్ద చీకోడు గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి, డీఎల్ పీఓ మల్లికార్జున్‌లతో కలిసి పరిశీలించారు. గ్రామంలోని రక్షిత మంచినీటిని సరఫరా చేస్తున్న ఓవర్ హెడ్ ట్యాంకును, నర్సరీని, సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎంపీడీవో, గ్రామ ప్రత్యేక అధికారి వేలేటి భాస్కర శర్మ, ఎంపీటీసీ లచ్చుమ్మగారి రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శిరీష్, పలువురున్నారు.

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



నవతెలంగాణ-కొండపాక

స్వయంభు శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు బుధవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక పప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు బాకీ చంద్ర భానును , రజనీలను అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో నిష్ణాతులవుతున్నారన్నారు. విద్యార్థులను ఇంకా ప్రోత్సహించి అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు భార్గవి, నికిత, అక్షయ , వైష్ణవి, సాయి, నక్షత్ర భావన, అక్షిత, శ్రావణి, పూజ, ప్రణవి, పావని, సుస్మిత, సంధ్య శ్రావణి, జరిన, రిజ్వానా, హసీనా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ కమిటీ సభ్యులు మంచాల శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్, పెద్ద అంకుల శ్రీనివాస్, పెద్ది కుమార్, అనంతుల నరేందర్, ఆరేపల్లి మహదేవ్ కుమార్ పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతుల అందజేత



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వింజపల్లి గ్రామ పెరుకలగడ్డ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవివర్మ ఇంగ్లీష్ డిక్షనరీ బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రవివర్మ మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతోనే పాఠశాల అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే పాఠశాల ప్రహరిగోడ, గేటు నిర్మాణం, సైన్స్ బోర్డులు పాఠశాలలో ఏర్పాటు చేయడం కోసం గ్రామస్థులు ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. అలాగే రాష్ట్రస్థాయిలో పాఠశాలకు గుర్తింపు తీసుకురావడం పట్ల అందజేసిన రూ.10 వేలను పాఠశాలలో భౌతిక వసతులు కల్పించడం కోసం ఉపయోగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, విశ్రాంత ఉద్యోగి సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జాతరకు రావాలని మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం.



నవతెలంగాణ-తొగుట

మాఘ అమావాస్య జాతరకు రావాలని మాజీ ఎమ్మెల్యేను మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు, మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు కోరారు. గురువారం మండలంలోని వెంకట్రావు పేట శివారులో గల మాఘమాస జాతర శ్రీ వెంకటేశ్వర స్వామి, మల్లికార్జున స్వామి జాతరకు రావాలని మాజీ ఎమ్మెల్యే మాధవ నేని రఘునం దన్ రావుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. జాతర ఉత్సవంలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కోటి రూపాయలు

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి కోటి రూపాయల నిధులు మంజూరయ్యాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రి కొండ సురేఖ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈజీఎస్ నిధుల కింద కోటి రూపాయలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కోటి రూపాయలలో చిన్నకోడూర్ మండలంలోని అల్లీపూర్‌కు రూ.10 లక్షలు, సిద్దిపేట రూరల్ మండలలోని తోర్నాలకు రూ.12 లక్షలు, చిన్న గుండవెల్లికి రూ.13 లక్షలు, సీతారంపల్లికి రూ.14.50 లక్షలు, ఇరుకోడుకు రూ.7.50 లక్షలు, సిద్దిపేట అర్బన్ మండలంలోని తడ్కపల్లికి రూ.13 లక్షలు, నారాయణరావుపేటకు రూ.12 లక్షలు, నంగునూర్ మండల కేంద్రానికి రూ.20లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, కలిముద్దీన్, రాజ్ నరేందర్, మెరుగు రాజు, రాజుబహదూర్, మట్టి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రామరాజుకు భద్రాచల దేవస్థానం ఆహ్వానం



నవతెలంగాణ-గజ్వేల్

భద్రాచల రాముని కళ్యాణానికి ఆహ్వానం అందినట్లు రామకోటి రామరాజు తెలిపారు. గురువారం ఆయన ఇంటిలో రామ భక్తులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 20 కిలోల వడ్లను భద్రాచల దేవస్థానంకు అందించామన్నారు. వేలాది భక్తులచే గ్రామ గ్రామాన తిరిగి గోటితో ఒలిపించి తిరిగి కళ్యాణానికి అందించామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో ప్రస్తుతం 150 కిలోల వడ్లను అందజేస్తున్నట్లు భద్రాచల దేవస్థానం సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. రామకోటి సంస్థకు దేవాలయం ఇంత పెద్ద బాధ్యత ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. త్వరలోనే భద్రాచలం వెళ్తున్నట్లు ఆయన తెలిపారు.

ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక

18 ఏళ్ళు నిండిన యువత ఓటరుగా నమోదయ్యేందుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్, ఈఆర్ఓ గరిమ అగర్వాల్ సూచించారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ఐఓసీలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన అన్ని పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా 96,866 మంది పురుష ఓటర్లు, 1,02,370 మంది మహిళా ఓటర్లు, మొత్తం 1,99,236 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. పార్లమెంట్ ఎన్నికల వరకు కొత్త ఓటరుగా నమోదయ్యేందుకు, అలాగే ఇదివరకే ఓటరుగా నమోదై ఉండి ఓటర్ కార్డులో తప్పులుంటే వాటిని సవరించుకునేందుకు అవకాశం ఉందన్నారు. అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఎమ్మార్వో నల్ల వెంకటరెడ్డి, ఆర్ఐ నరసింహారెడ్డి, ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-కొండపాక

మండల కేంద్రమైన కొండపాక గ్రామానికి చెందిన మంచాల శ్రీనివాస్ గౌడ్ తన పుట్టిన రోజు సందర్భంగా తన తండ్రి బాలయ్య జ్ఞాపకార్థం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో తృప్తినిస్తుందన్నారు. విద్యార్థులకు రూ.20 వేల విలువ చేసే నోట్‌బుక్స్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామస్వామి, గున్నాల శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ బుద్ధి రాములు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు .

మర్పడగ మల్లికార్జునిడికి అన్నాభిషేకం



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో గురువారం మాసశివరాత్రి సందర్భంగా సంతాన మల్లికార్జున స్వామికి అన్నాభిషేకం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. క్షేత్రం నిర్వాహకులు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో ఉదయం ఆరున్నర గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా విజయదుర్గా మాతకు సంతాన మల్లికార్జున స్వామికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం పది గంటల నుంచి ఒంటి గంట వరకు లఘున్యాస పూర్వకంగా విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించి అన్నపూజ చేశారు. మంగళహారతి మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాద వినియోగం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు గట్టు విఠల్, అయితా బాలరాజేశం, మర్యాల రవీందర్, లగిశెట్టి రాజు, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పాతర..అనర్హులకు జాతర

- రెండవ విడత దళిత బందులో లోపించిన పారదర్శకత
- రెండవ విడత లబ్ధిదారుల గుర్తింపులో అధికంగా అనర్హులేనని విమర్శలు
- జాబితాను రద్దు చేయాలని కొందరు..
- న్యాయం చేయాలని లబ్ధిదారుల విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సుమారు 150 మందిని అధికారులు రెండవ విడత దళిత బందు పథకంలో లబ్ధిదారులుగా గుర్తించి జాబితాను సిద్ధం చేశారని వినికిడి. గుర్తించిన లబ్ధిదారుల జాబితాలో అధికంగా అనర్హులను అధికారులు గుర్తించడంతో సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. దళిత బందు పథకంలో అర్హులకు అన్యాయం జరిగిందని పలువురు ఒకదిక్కు అవేదన వ్యక్తం చేస్తుంటే మరోదిక్కు జాబితాలో గుర్తింపు పొందిన లబ్ధిదారులు ఏ విధంగానైనా లబ్ధిపొంది ఆర్థికాభివృద్ధికి బాటలు వేసుకోవాలని ముమ్మర ప్రయత్నాలు మొదలుపెట్టడం విస్మయానికి గురి చేస్తోంది. రెండవ విడత దళిత బందు లబ్ధిదారుల గుర్తింపు జాబితాను అధికారులు పారదర్శకంగా చేపట్టలేదని.. జాబితాను రద్దు చేసి అర్హులకు న్యాయం చేయాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో లబ్ధిదారులుగా ఎంపికైన వారికి ప్రభుత్వం లబ్ధి చేకూర్చి ఆర్థికాభివృద్ధికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

బహిర్గతం చేయకపోవడం లోప భూయిష్టమే



రెండవ దళిత బందు కోసం నా భార్య పేరున దరఖాసును ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించాను. ప్రభుత్వం తల పెట్టిన సంకల్పానికి అధికారులు వ్యతిరేకంగా వ్యవహరించి అనర్హులకు జాబితాలో చోటు కల్పించారు. అధికారులు గుర్తించిన లబ్ధిదారుల జాబితాను బహిర్గతం చేయకపోవడం లోపాభూయిష్టమే. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అనర్హులకే లబ్ధి చేకూర్చుతున్నారు. పారదర్శకత పాటించకుండా గుర్తించిన రెండవ విడత దళిత బందు లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వం రద్దు చేసి అర్హులకు న్యాయం జరిగేలా సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

ఉప్పులేటి బాబు, బెజ్జంకి గ్రామస్తుడు

లబ్ధిదారులకు ప్రభుత్వం న్యాయం చేయాలి



గత ప్రభుత్వం అమలు చేసిన రెండవ విడత దళిత బందు లబ్ధిదారుల జాబితాలో ఎంపికైన వారందరికి ప్రభుత్వం న్యాయం చేయాలి. త్వరలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి విన్నవించుకోవడానికి కార్యాచరణ రూపొంది స్తున్నాం. ప్రభుత్వాలు ఎవైనా దళిత సామాజిక వర్గాలకు న్యాయం చేయడంలో వివక్ష చూపుతున్నాయి. రెండవ విడత లబ్ధిదారులకు దళిత బందు పథకాన్ని యథావిధిగా అందజేసేలా ప్రభుత్వం సత్వర చోరవ చూపాలి.

దీటీ బాలనర్స్, అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు.

వడ్డించే వారు మనవారైతే ఏ మూలన కూర్చున్న మన వాటా మనకు వస్తుందనే నానుడికి ప్రతిరూపకంగా రెండవ విడత దళిత బందు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిదర్శనంగా నిలుస్తోందని మండలంలో పలువురు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రెండవ విడత దళిత బందు లబ్ధిదారుల గుర్తింపులో అధికారులు వ్యవహరించిన తీరు మండలంలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. అర్హులకు పాతరేసి..అనర్హులను అధికారులు లబ్ధిదారులుగా గుర్తించడంపై దుమారం రేగుతోంది. లబ్ధిదారులుగా గుర్తించిన వారు ప్రభుత్వంపై సమిష్టిగా పోరాటాలు చేసైనా లబ్ధి చేకూర్చుకోవాలనే సదుద్దేశ్యంతో పావులు కదుపుతున్నట్టు సమాచారం. ప్రతి ఒక్క లబ్ధిదారుడు కొంత నగదును వెచ్చించి పరిపాలనాధికారి కార్యాలయంలో అధికారికి కొంత తాయిలాలు ముట్టజెప్పి ఈ ప్రభుత్వంలో వచ్చిందే వరప్రసాదమనే విధంగా లబ్ధి పొందాలని లబ్ధిదారులు భావిస్తున్నట్టు వినికిడి. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో రెండవ విడత దళిత బందు పథకంలో గుర్తించిన లబ్ధిదారుల జాబితాను గృహలక్ష్మి పథకం వలే రద్దు చేస్తుందా? లేకా లబ్ధిదారుల గుర్తింపులో పారదర్శకత లోపించిందని పలువురి అభ్యర్థన మేరకు జాబితాను ప్రభుత్వం పునఃపరిశీలిస్తుందా? గుర్తింపు జాబితాను రద్దు చేసి పారదర్శకంగా నూతన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ప్రకటిస్తుందా అనేది ప్రజలు వేచి చూడాల్సిందే.

దుబ్బాకను అభివృద్ధి పథంలో తీసుకెళ్తా

- తొగుట మండలానికి రూ.3.33 కోట్లు మంజూరు
- కమీషన్లు ఉన్న పనులకే ప్రాముఖ్యత ఇచ్చిన గత ప్రభుత్వం
- దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధే ఎజెండాగా పనిచేస్తా
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం మూలంగా అభివృద్ధిలో దుబ్బాక నియోజవర్గం వెనకబడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతానని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించారన్నారు. ఒక్క రోజులోనే జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ స్పందించి తొగుట మండలానికి రూ.3.33 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. అందులో రూ.1.05 కోట్లు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు కాగా, రూ. 2.28 స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్‌గా నిధులు మంజూరు అయ్యాయన్నారు. గతంలో ముత్యంరెడ్డి శంకుస్థాపన చేసి పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రస్తుతం కమ్యూనిటీ హాళ్లు, గోదాములు, సీసీ రోడ్లు, మహిళా భవనాలు తదితర అభివృద్ధి పనులకు ఈ నిధులను వినియోగిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అభివృద్ధిని మరిచి కమీషన్లు ఉన్న పనులకే ప్రాముఖ్యత ఇచ్చి ప్రజల అవసరాలు తీర్చే పనులు చేయలేదని విమర్శించారు. మండలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత తీసుకుంటానన్నారు. పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి మరో రెండు కోట్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గతంలో స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి హయాంలో అభివృద్ధి చెందిందన్నారు. అదేవిధంగా నియోజకవ ర్గాన్ని అభివృద్ధి చేసి ముత్యంరెడ్డి ఆశయాలు నెరవేరుస్తానన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

మండలం జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ.10 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ రూ.10 లక్షలు, రెడ్డి సంఘంకు రూ.10 లక్షలు, ఎస్డిఎఫ్ నిధుల ద్వారా రూ. 10 లక్షల సిసి రోడ్డు, లింగపూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, మహిళ భవనం, సిసి పలు అభి వృద్ధి పనులకు టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. ఎల్. బంజేరుపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం, కాన్గల్ గ్రామంలో యాదవ సంఘం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, వెంకట్రావు పేటలో అసంపూర్తిగా ఉన్న గోదాముకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తొగుట ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి కనకయ్య, తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు అక్కం స్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకు లు భూపాల్ రెడ్డి, చెరుకు విజయ్ రెడ్డి, స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్,నాయకులు పంది రాజు, బెజనమైన రాములు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలను కల్పించాలి

- రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు డిబిఎఫ్ నేత శంకర్ వినతి



నవతెలంగాణ-గజ్వేల్

ఉపాధి హామీ చట్టం ప్రకారం ప్రతి కూలి కుటుంబానికి వందరోజుల పని దినాలను కల్పించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ వినతిపత్రం అందించారు. అనంతరం గజ్వేల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఉపాధి హామి చట్టం ప్రకారం సంవత్సరంలో కుటుంబానికి వంద రోజుల పని కల్పించి, కనీస వేతనంతో పాటు, ఆడ మగ సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రజల వలసలను అపాలనే ప్రధాన ఉద్దేశంతో గత యుపిఏ ప్రభుత్వం 2005 నుంచి ఉపాధి హామీ చట్టాన్ని అమలులోకి తీసుకవచ్చిందన్నారు. తద్వారా ఆకలి చావులు, వలసలను తాత్కాలికంగా ఆపగలిగిందన్నారు. దీంతో దళితులు, అదివాసిలకు, పేదలకు పంపిణి చేసిన భూముల అభివృద్ధి జరిగిందన్నారు. ఇటీవల కాలంలో ఉపాధి హామీ పథకం అమలులో తీవ్రమైన నిర్లక్ష్యం జరుగుతుందన్నారు. కూలీల నమ్మకాన్ని పొగొట్టాయన్నారు. చట్ట ప్రకారం పని వద్ద నీరు, నీడ, వైద్య సౌకర్యాలను హక్కుగా కల్పించాలన్నారు. కూలీలకు గడ్డపార, పార, గంపలను పంపిణి చేసి షార్పనింగ్ చార్జీలను చెల్లించాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి తిరిగి కూలీలకు భరోసా కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకొవాలని కోరారు. ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, నాయకురాలు కవితలు పాల్గొన్నారు.

గుర్రాలగొందిలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ

- పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలకే మహిళలకు ఉచిత బస్సు, పది లక్షల ఆరోగ్య భీమా, రైతుబంధు పథకాలు అమలు చేసిందని రాబోయే రోజుల్లో 6 గ్యారెంటీలను పక్కాగా అమలు చేసి ప్రజలకు సేవలు అందిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బర్మా రామచంద్రం, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు బొమ్మల యాదగిరి, సేవాదళ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కలియుద్దీన్ రాజ్ వీర్, కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి గౌటి బాబేష్, మట్టి నర్సారెడ్డి, రాజ్ నరేందర్, బబుల్ గౌడ్, వెంకట్ రెడ్డి, సంజీవరెడ్డి, తీగల భాస్కర్, రాజారాం, గ్రామ శాఖ అధ్యక్షులు రామస్వామి, యాదగిరి, కోల రవి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

- దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ
- జాతర ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు
- భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తా



పుల్లూరు బండ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. గురువారం హైదరాబాదులోని తన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులు పుల్లూరు బండ జాతరకు రావాలని జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రేపటి నుంచి 12 వరకు జరిగే జాతర ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు మంచినీటి వసతి, విద్యుత్తు, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. బండపై భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు . భవిష్యత్‌లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కనకయ్య గౌడ్, డైరెక్టర్లు పెండ్యాల దేవి రెడ్డి, గొడుగు రవి, ఏర్వ రాములు, కిష్టయ్య, వొగ్గు యాదగిరి, రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గరిపల్లి రాములు, కుమ్మరి వెంకటేష్ , శివప్రసాద్ గౌడ్ అనిల్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఐరేని అంజిరెడ్డి, పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు పూర్తయిన ఏర్పాట్లు



నవతెలంగాణ-వర్గల్

వర్గల్ నవోదయ విద్యాలయంలో 9వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించే ఎంపిక పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రిన్సిపల్ డి రాజేందర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల సెంటర్ సూపరింటెండెంట్‌లు, కేంద్ర పరిశీలకుల శిక్షణ కార్యక్రమం గురువారం వర్గల్ నవోదయ విద్యాలయంలో నిర్వహించారు. ప్రిన్సిపల్ డి రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2161 మంది విద్యార్థులు హాజరయ్యే ఈ పరీక్ష నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. వర్గల్ మండల కేంద్రంలో ఈ నెల రెండవ శనివారం 10 తేదీ రోజున ఈ ఎంపిక పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 11వ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తం 1052 మంది అభ్యర్థులు, 9వ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తం 1109 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష 11వ తరగతి వారికి ఉదయము 11 గంటల నుంచి 1:30 గంటల వరకు మరియు తొమ్మిదవ తరగతికి ఉదయము 11:15 నిమిషాల నుంచి 1:30 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రవేశ పరీక్ష ఇన్చార్జ్ ఏ సురేందర్ వైస్ ప్రిన్సిపల్ రమేష్ అంచురి పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-మద్దూరు

మతిస్థిమితం కోల్పోయి అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దూళ్మిట్ట మండలంలోని హనుమతండా గ్రామపంచాయతీ పరిధిలోని మహారాజు తండాలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. గురువారం ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ,తెలిపిన వివరాల ప్రకారం మహారాజ్ తండాకు చెందిన జబ్బర్ లాల్ కూతురు మంజుల (25)కు మూడేళ్ల క్రితం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం బాపన్ భాయ్ తండాకు చెందిన నరేష్‌తో వివాహం జరిపించారు. మంజులకు 9 నెలల వయసు గల కూతురు ఉంది. గత ఐదు నెలల నుంచి మంజుల మానసికంగా అనారోగ్యంగా బాగా లేకపోవడంతో హైదరాబాదులోని ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. అప్పటి నుంచి మహారాజు తాండాలోనే తన పుట్టింటిలోనే తల్లిదండ్రులతో ఉంటుంది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన మంజుల ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి జబ్బర్ లాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

మూడు నెలలుగా అందని జీతాలు

- ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరసన దిగిన ఔట్‌సోర్సింగ్ కార్మికులు



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు గురువారం ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరసనకు దిగారు. మూడు నెలలుగా జీతభత్యాలు అందడం లేదని వారు ఆవేదన చెందారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ మాట్లాడుతూ వెంటనే జీతాలు చెల్లించాలని వారు కోరారు. మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. శానిటేషన్ కార్మికులు, సెక్యూరిటీ పేషంట్ కేర్ ఉద్యోగులకు జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకుపోయిన ఫలితం లేకపోయిందన్నారు. జీతాలు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు. పిఎఫ్ ఈఎస్ఐ కూడా క్లియర్ చేయాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు. నెలల తరబడి పెండింగ్‌లో ఉంటుందని వారు ఆవేదన చెందారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినపత్రం అందించారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు రంగారెడ్డి, రాజు, పద్మ, స్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నరేష్ మృతి బాధాకరం

- ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో మార్కండేయ తనయుడు దావత్ నరేష్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి పోస్టుమార్టం వద్ద ఆయన మృతదేహాన్ని పరిశీలించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే చనిపోవడం కుటుంబ సభ్యులకు బాధాకరమన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న నరేష్ గుండెపోటుతో చనిపోవడం అందరిని బాధ పెట్టిందన్నారు. పరామర్శించిన వారిలో కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు హనుమంత రెడ్డి, నవాజ్ మీరా తదితరులు ఉన్నారు.

ప్రారంభమైన బోడ్రాయి పండుగ వేడుకలు



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో ఈ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు బొడ్రాయి పండుగ వేడుకలను తాజా మాజీ సర్పంచ్ కంఠరెడ్డి జనార్ధన్ రెడ్డి తన సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా గురువారం బొడ్రాయి పండుగ ప్రారంభోత్సవం రోజు గ్రామస్తులు తమ తమ గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు.